తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రచ్చం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
6 మార్చి 2025
సంపుటి : 251
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

- చురుకుగా సహాయక చర్యలు
- కార్పోరేట్ కాలేజీలకు ధీటుగా జూనియర్ కాలేజీలు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

నల్లగొండ, తరంగాలు
నల్లగొండ వరప్రదాయిని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం చాలా దురదృష్ట కరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పూర్తి అయితే నల్గొండ నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలమవుతుందన్నారు. టన్నెల్ వద్ద సహాయక పనులు చురుకుగా సాగుతున్నాయని,

-మిగతా 3 లో



## సీఎం ను కలిసిన సీపీఐ బృందం

హైదరాబాద్,
సీఎం రేవంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు గురించి కొద్దిసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక పరిస్థితుల ప్రభావం ఉంటుంది తప్పితే ఆయా పార్టీలు అలాగే రాష్ట్ర ప్రభుత్వం,

-మిగతా 3 లో



# గీత దాటొద్దు

### అంతర్గత విషయాలు బయట చర్చిస్తే ఖబడ్దార్

- నా పని తీరు నచ్చకుంటే రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు
- నటనలు మాని...పార్టీకోసం నిజంగానే పనిచేయండి
- కాంగ్రెస్ శ్రేణులకు మీనాక్షి నటరాజన్ హెచ్చరిక

హైదరాబాద్ తరంగాలు
పార్టీ అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టొద్దని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ అనుబంధ సంఘాల సమావేశంలో

-మిగతా 3 లో



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

- రెండు స్థానాలను కైవసం చేసుకున్న బీజేపీ
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపు
- సత్తాచాటి కాంగ్రెస్‌కు సవాల్ విసిరిన బీజేపీ

కరీంనగర్, తరంగాలు
తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అనూహ్యంగా బిజెపి రెండు ఎమ్మెల్సీలు గెలచుకుని సవాల్ విసిరింది. ఇప్పటికే టీచర్ ఎమ్మెల్సీ గెల్చుకున్న బిజెపి, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని కూడా తన ఖాతాలో వేసుకుంది. గ్రాడ్యుయేట్ ఎన్నికల ఫలితాలపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. బీజేపీ అభ్యర్థి

-మిగతా 3 లో



## వచ్చే నెల నుంచి భారత్‌పై సుంకాలు విధింపు

- కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో ట్రంప్ ప్రకటన

వాషింగ్టన్,
వచ్చే నెల నుంచి భారత్‌పై సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. తాజాగా ట్రంప్ కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ప్రసంగించారు. దాదాపు గంట 40 నిమిషాల పాటు ట్రంప్ ప్రసంగించారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ సెషన్‌లో ప్రసంగించడం ఇదే తొలిసారి. ఈ సెషన్‌లో భారత్, చైనా,

-మిగతా 3 లో



## తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

- బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం
- రేవంత్ ఒత్తిడితోనే సస్పెండ్ చేశారు
- బెదిరింపులకు భయపడేది లేదు
- తీన్మార్‌మల్లన్న

హైదరాబాద్ తరంగాలు
ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించినందుకే పార్టీ నుంచి నన్ను సస్పెండ్ చేశారని తీన్మార్ మల్లన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్

-మిగతా 3 లో


# కానరాని కార్మికుల ఆచూకీ

- టన్నెల్‌లో తోడిన కొద్దీ పైనుంచి పడుతున్న మట్టి
- 24 గంటలు రెస్క్యూ టీమ్‌ల సాహస చర్యలు
- సొరంగంలో రోబోటిక్ అధికారుల పరిశీలన
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యల పురోగతిపై సమీక్ష
- రెండ్రోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం..

మహబూబ్ నగర్ తరంగాలు
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మట్టిని బయటకు తోడేస్తున్న కొద్దీ పైనుంచి పడుతోంది. రెస్క్యూ టీమ్‌లు 24 గంటలు పనిచేస్తున్నా కార్మికుల ఆచూకీ తెలుసుకోవడంలో అడుగు ముందుకు పడటం లేదు. కన్వేయర్ బెల్ట్ మరమ్మతు తర్వాత..

-మిగతా 3 లో





## తొలిరోజు 96.58 శాతం హాజరు

- ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు
- పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కార్యదర్శి కృష్ణ ఆదిత్య

హైదరాబాద్ తరంగాలు
రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఒక ప్రకటన విడుదల చేశారు. తొలిరోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. 5,14,184 మంది దరఖాస్తు చేయగా, 4,96,899 (96.58 శాతం)

-మిగతా 3 లో

## 15 నెలల్లోనే రూ. 1.65 లక్షల కోట్ల అప్పు

- నాడు అప్పులు చేసి ప్రజల కష్టాలు తీర్చితే..
- నేడు అప్పులు చేసి జేబులు నింపుకుంటున్న సీఎం రేవంత్

హైదరాబాద్, నాడు బీఆర్ఎస్ చేసిన అప్పులపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ.. నేడు 15 నెలలకాలంలోనే రూ. 1.65 లక్షల కోట్లు అప్పులు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నాడు అప్పు చేసి 70

-మిగతా 3 లో



# రెచ్చిపోతున్న సైబర్‌నేరగాళ్లు

**ఎమ్మెల్యే వేముల వీరేశంకు న్యూడ్ వీడియో కాల్**
**డబ్బులు ఇవ్వాలని డిమాండ్.. పోలీసులకు ఫిర్యాదు**



హైదరాబాద్, తరంగాలు
రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంను టార్గెట్ చేసి న్యూడ్ కాల్స్‌తో బెదిరింపులకు దిగారు. న్యూడ్ వీడియో కాల్‌ను రికార్డు చేసి ఆయన మొబైల్‌కు పంపించడమే కాకుండా.. డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివరాల ప్రకారం.. నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు నిన్న రాత్రి సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేశారు. ఆ కాల్ లిఫ్ట్ చేయగానే అవతలి అమ్మాయి నగ్నంగా కనిపించింది. మొబైల్ స్క్రీన్‌పై ఆ సీన్ చూడగానే వేముల వీరేశం ఫోన్ కట్ చేశాడు. కానీ అదంతా స్క్రీన్ రికార్డు చేసిన సైబర్ నేరగాళ్లు.. ఆ వీడియోను ఆయనకే పంపించారు. తమకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆ వీడియోను కుటుంబసభ్యులు, మిత్రులకు పంపించడమే కాకుండా సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. కానీ ఆయన స్పందించకపోవడంతో ఆ వీడియోను కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు పంపించారు. ఆ వీడియో చూసిన వెంటనే సదరు నేతలు, కార్యకర్తలు వేముల వీరేశానికి ఫోన్ చేసి ఆరా తీశారు. దీంతో కంగుతిన్న ఎమ్మెల్యే.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. పోలీసుల సలహాలతో సైబర్ నేరగాళ్ల నంబర్‌ను బ్లాక్ చేయాలని ఎమ్మెల్యేకు సూచించారు.

# రాహుల్‌కు 200 జరిమానా విధించిన యూపి కోర్టు



లక్నో తరంగాలు
ఓ కేసు విషయంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి ఉత్తర్‌ప్రదేశ్‌లోని న్యాయస్థానం రూ.200 జరిమానా విధించింది. పదే పదే విచారణకు గైర్హాజరు అవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 14న తదుపరి విచారణకు హాజరు కాకుంటే మాత్రం తీవ్ర చర్యలుంటాయని రాహుల్ గాంధీని హెచ్చరించింది.మహారాష్ట్రలో 2022లో మీడియా సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. వీర్ సావర్కర్ బ్రిటిష్ సేవకుడని, వారి నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమరయోధుడైన వీర్ సావర్కర్‌ను కించపరిచే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే వ్యక్తి యూపీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేవిధంగా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని అందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌కు సంబంధించి తాజాగా మరోసారి విచారణ జరిగింది. రాహుల్ గాంధీ తరఫున న్యాయవాది ప్రన్షు అగర్వాల్ హాజరై.. ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ బిజీగా ఉన్నారని, వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. అయితే, పదే పదే విచారణకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో ఆయనకు రూ.200 జరిమానా విధించిన అప్పర్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం.. తదుపరి విచారణకు రాహుల్ తప్పకుండా హాజరు కావాలని ఆదేశించింది. లేని పక్షంలో నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంటు జారీ చేస్తామని హెచ్చరించింది.

# ఇండియాను హిందియాగా మార్చే యత్నం

**-కేంద్రంపై నటుడు కమల్‌హాసన్ ఆగ్రహం**



చెన్నై తరంగాలు
: త్రిభాషా విధానంపై కేంద్రంలోని మోడీ సర్కారుకు, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య గత కొన్నేండ్లుగా వివాదం నడుస్తోంది. ఈ వివాదంపై తాజాగా 'మక్కల్ నీది మైయం (ఎంఎన్ఎం)' పార్టీ అధ్యక్షుడు, నటుడు కమల్ హాసన్ స్పందించారు. ఇండియాను 'హిందియా' గా మార్చే ప్రయత్నం జరుగుతోందంటూ ఆయన కేంద్రంపై విమర్శలు గుప్పించారు. అన్ని రాష్ట్రాలు హిందీలో మాట్లాడేలా చేసి, ఎన్నికల్లో మెజారిటీ సాధించాలని కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మనందరం ఇండియా గురించి ఆలోచిస్తుంటే వారు మాత్రం హిందియా గురించి ఆలోచిస్తున్నారని కేంద్రంలోని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. డీలిమిటేషన్, భాషా అంశాలపై బుధవారం తమిళ పార్టీలు సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా ఆమోదించిన తీర్మానాన్ని కేంద్రానికి పంపాయి. 1971 జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం స్టాలిన్ అభ్యర్థించారు. ఈ సమావేశంలోనే కమల్ హాసన్ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు.

# నాడు అడ్డుకొని.. నేడు ఫొటోలకు ఫొజులు

**-కాంగ్రెస్‌కు చేతకాని తనంతో రైతులకు నీటి కష్టాలు**
**-కృష్ణా జలాలను కాపాడుకోలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం : మాజీ మంత్రి హరీశ్‌రావు**



హైదరాబాద్,తరంగాలు
కేసీఆర్ కృషి ఫలితం.. సీతారామా ప్రాజెక్టు, నెర్రెలు బాసిన సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. నాడు సీతారామ ప్రాజెక్టును వ్యతిరేకించిన కాంగ్రెస్.. అప్పట్లో అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేశారని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ మంత్రులు, నాయకులు మాత్రం గోదావరి జలాల వద్ద ఫొటోలకు ఫోజులిస్తున్నారని విమర్శించారు. తిట్టడం తప్ప.. కట్టడం రాని కాంగ్రెస్‌కు, కేసీఆర్ గొప్పతనం ఇప్పటికైనా అర్థం కావాలని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఒక్క ఎకరాకు నీరు రాదు అన్నోళ్ళు, ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగానితనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరువు వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రోజుకు పదివేల క్యూసెక్కుల కృష్ణ జలాలను ఆంధ్ర తరలించుకుపోతున్న పరిస్థితి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో రైతులను ఆదుకునేందుకు ఏకైక మార్గం గోదావరి జలాలను ఒడిసి పట్టి, ఎత్తిపోయడమే అని తెలిపారు. దీన్ని ముందే అంచనా వేసిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూప కల్పన చేశారని పేర్కొన్నారు. కేంద్రం కొర్రీలను, కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఛేదించి వడివడిగా 90 శాతం పనులు పూర్తి చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇదే కాంగ్రెస్ నేతలు నాడు సీతారామ ప్రాజెక్టే వృథా అన్నారని.. అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేయించారని చెప్పారు. కానీ కేసీఆర్ పట్టుబట్టి న్యాయపరమైన చిక్కులు తొలగించి, అత్యంత క్లిష్టమైన అటవీ పర్యావరణ అనుమతులు సాధించి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయించారని పేర్కొన్నారు. ఆ ఫలితమే నేడు కరువు కోరల్లో చిక్కుకున్న ఖమ్మం జిల్లా రైతులకు వరంగా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించి సిద్ధంగా ఉంచిన సీతారామ నుంచి గోదావరి జలాలను ఎత్తిపోస్తూ అక్కడ ఫొటోలకు మంత్రులు, నాయకులు ఫోజులు ఇస్తున్నారంటే అందుకు కేసీఆర్ ఏ కారణమని తెలి పారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల సాగు, తాగునీటి కష్టాలకు సీతారామ ఒక శాశ్వత పరిష్కార మార్గం అని హరీశ్‌రావు అన్నారు. ప్రత్యక్షంగా ఆరు లక్షల ఎనబై వేల ఎకరాలకు, పరోక్షంగా పది లక్షల ఎకరాలకు సీతారామ ద్వారా గోదావరి జలాలు అందించామని తెలిపారు.

# జనాభా పెరుగుదలతో యూపి, బీహార్‌లకు లబ్ది

**-పార్లమెంట్ సీట్లు పెరిగితే బిజెపికే లాభం**



న్యూఢిల్లీ తరంగాలు
పునర్విభజన జనాభా మేరకు జరిపితే ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెరిగి, దక్షిణిదిలో తగ్గుతాయి. ముఖ్యంగా జనాభాకు తగినట్టు సీట్లు పెంచాలంటే బీహార్, యు.పి వంటి చోట్ల సంఖ్య రెట్టింపవుతుంది. ఈ పెంపు అన్నది జనాభా పెరుగుదలకు కృషి చేసినందుకు బహుమానంగా భావించాల్సి ఉంటుంది. అయితే దక్షిణాదిలో సీట్లు తగ్గవని అమిత్ షా హామీ ఇస్తున్నా..నమ్మిక కుదరడం లేదు. ఎందుకంటే బిజెపి ఏది అనుకుంటే అది చేసి తీరుతుంది. ఒక లెక్క ప్రకారం ఉత్తరాది రాష్ట్రాలకు 32 స్థానాలు పెరిగితే దక్షిణాదిన 24 తగ్గుతాయి. కేరళకు 20లో ఆరు నుంచి ఎనిమిది కోల్పోవలసి రావచ్చంటున్నారు. అదే ఉత్తరప్రదేశ్‌కు 80 నుంచి 91కి చేరతాయి. బీహార్‌కు పది పెరగ్గా ఎం.పి, రాజస్థాన్‌కు కూడా గణనీయమైన పెరుగుదల వుంటుంది. 1977లో సగటున ఒక్కో ఎం.పి 10.11 లక్షల ఓటర్లకు ప్రాతినిధ్యం వహించేవారు. సగటు ఓటర్ల సంఖ్య నియోజకవర్గానికి ఎంత వుండాలనేదానిపై నిషేధమేమీ లేదు. ఉదాహరణకు ఇప్పుడు కూడా అదే తరహాలో 10.11 లక్షల మందికి ఒకరి చొప్పున నిర్ణయించేట్టయితే ప్రస్తుత జనాభా ప్రకారం 1400 మంది లోక్‌సభ సభ్యులవుతారు. ఆ ప్రకారం యు.పి, బీహార్‌ల సభ్యుల సంఖ్య మూడంతలు పెరుగుతుంది. తమిళనాడు, కేరళ వంటివి రెండింతలే పెరుగుతాయి. అదే బీహార్, యు.పి లను తీసుకుంటే 2015లో కూడా వాటి జనాభా పెరుగుదల రేటు 4.0గా వుంది. మానవాభివృద్ధి సూచికల్లోనూ దక్షిణాది రాష్ట్రాలు కొంత మెరుగ్గా వున్నాయి. హిందీ రాష్ట్రాలు ముఖ్యంగా పెద్దవైన ఉత్తర ప్రదేశ్, బీహార్‌ల జనాభా మాత్రం తగ్గకపోగా పెరుగుతూనే వచ్చింది. జనాభా నియంత్రణ చర్యలలో నిర్లక్ష్యం, మత సంబంధాలతో సహా అనేక రాజకీయ కారణాలు దీని వెనక వున్నాయనేది స్పష్టం. ఉన్న చట్టం ప్రకారం ఇప్పుడు నియోజక వర్గాల పునర్విభజన ఎజెండాలోకి రానుంది. అంటే ఇక్కడ ఒకటి పెరిగితే అక్కడ నాలుగు పెరుగుతాయి. ఏమైనా ఎంత జనాభా వుంటే ఒక లోక్‌సభ స్థానం, సాంకేతికంగా సమాన ప్రాతినిధ్య సూత్రమేమిటి అన్నదాన్ని బట్టి ఈ అంశాన్ని నిర్ధారించవలసి వుంటుంది.ఎ.పి, తెలంగాణ విభజన తర్వాత తమిళనాడుకే దక్షిణాదిన అత్యధికంగా 39 స్థానాలున్నాయి. దేశ వ్యాపితంగా చూస్తే అది అయిదో స్థానంలో వుంది. ఏకపక్షంగా పునర్విభజన జరిపితే 7,8 స్థానాలు తగ్గిపోతాయి. 11 వరకూ తగ్గొచ్చని మరో లెక్క కూడా వుంది. కొత్త పార్లమెంటులో 888 మంది సభ్యులకు చోటు కల్పించారు. కనుక పాత నిష్పత్తి ఫార్ములా చెల్లుబాటు కాదు. ఇదేగాక మరో సమస్య కూడా వుంది.

# యుద్ధం కావాలంటే సిద్ధమే

**-ట్రంప్ ట్రేడ్‌వార్‌పై చైనా తీవ్ర స్పందన**



బీజింగ్‌తరంగాలు
వాణిజ్య యుద్ధం కావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టుబడితే అంతం వరకు యుద్ధం చేయడానికి తాము సిద్ధమేనని చైనా ప్రకటించింది. చైనాపై ప్రతీకార సుంకాలు విధిస్తామంటూ ట్రంప్ చేసిన ప్రకటనపై చైనా విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించింది. చైనా దిగుమతులపై సుంకాలు పెంచడానికి అమెరికా కుంటి సాకులు వెతుకుతోందని విదేశాంగ శాఖ ఆరోపించింది. 'సుంకాల యుద్ధమైనా, వాణిజ్య యుద్ధమైనా లేక వేరే రకం యుద్ధమైనా సరే.. ఆమెరికాకు యుద్ధమే కావాలనుకుంటే ఏ యుద్ధమైనా చివరి వరకు పోరాడేందుకు మేము సిద్ధం' అంటూ ప్రకటించింది.

**కెనడా విలీనానికి కుట్ర: ట్రూడో**

ట్రంప్ తమపై విధించిన సుంకాల పట్ల కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యాను మచ్చిక చేసుకునేందుకే ట్రంప్ కెనడాతో వాణిజ్య యుద్ధానికి దిగుతున్నారని ఆయన ఆరోపించారు. ట్రంప్ తమపై 25 శాతం సుంకాలు విధిస్తే తాము అమెరికన్ వస్తువులపై 100 బిలియన్ డాలర్లకు పైగా ప్రతీకార సుంకాలు విధిస్తామని మంగళవారం విలేకరుల సమావేశంలో ట్రూడో ఘాటుగా హెచ్చరించారు. తనకు అత్యంత సన్నిహిత, భాగస్వామి, మిత్ర దేశమైన కెనడాపై నేడు అమెరికా వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించిందని ఆయన అన్నారు. అదే సమయంలో ఒక అబద్ధాలకోరు, నరహంతక నియంత అయిన వ్లాదిమిర్ పుతిన్‌ను బుజ్జగించేందుకు రష్యాకు అనుకూలంగా ట్రంప్ వ్యవహరిస్తున్నారని ట్రూడో ఆగ్రహం వ్యక్తం చేశారు. కెనడాను అమెరికాలో విలీనం చేసుకోవాలన్న దురాలోచనతోనే కెనడా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోవాలని ట్రంప్ కోరుకుంటున్నారని ట్రూడో ఆరోపించారు. అలా ఎన్నటికీ జరగనివ్వబోమని, అమెరికాకు చెందిన 51వ రాష్ట్రంగా కెనడాను కానివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ కంపెనీతో చేసుకున్న 100 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించారు. తమపై అధిక సుంకాలు విధించిన అమెరికాకు కరెంట్ కోతలు తప్పవని ఆయన హెచ్చరించారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# గీత దాటొద్దు

(మొదటి తరువాయి)

ఆమె మాట్లాడారు. నివేదికలు ఇవ్వకపోయినా వారి పనితీరు ఏంటనేది తమకు తెలుస్తుందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్నది ఎవరు..? పనిచేసినట్టు యాక్టింగ్ చేస్తున్నది ఎవరనేది కూడా తెలుస్తుందంటూ చురకలు అంటించారు. పార్టీ కోసం సమయం ఇవ్వండి.. పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చ చేయకండి.. అలాంటి వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తన పని తీరు నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఐదు రోజుల క్రితం మధ్య ప్రదేశ్ నుంచి రైలులో హైదరాబాద్?కు వచ్చిన మీనాక్షి నటరాజన్.. పార్టీని సెట్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. సింప్లిసిటీకి ప్రాధాన్యం ఇస్తూ.. అంతర్గతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ ఆమె సమావేశాలు సాగుతున్నాయి. తన దృష్టిలో పడాల్సిన అవసరం లేదంటూనే.. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయాలని



నేతలకు సూచిస్తున్నారు. ఇవాళ ఉదయం పీసీసీ చీఫ్?మహేశ్ కుమార్ గౌడ్?తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించారు. అనంతరం పార్ట అనుబంధ సంఘాల నాయకులతో మాట్లాడారు. తర్వాత ఆదిలాబాద్ జిల్లా నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక అంశాలను ప్రస్తావిస్తూనే పలువురికి చురకలు అంటించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

(మొదటి తరువాయి)

అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి. మరోవైపు అంజిరెడ్డి విజయంపై ఎన్నికల అధికారులు అధికారిక ప్రకటన చేయనున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోరు నువ్వా, నేనా? అన్నట్లు సాగింది. రెండ్రోజులుగా సాగుతున్న కౌంటింగ్ ఉత్కంఠకు బుధవారం తెరపడడంతో విజేత ఎవరనేది తేలిపోయింది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్నీ సొంతం చేసుకుంది. అయితే ఓట్ల లెక్కింపు రెండ్రోజులుగా ఎంతో ఉత్కంఠను రేకెత్తించింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలకపోవడంతో రెండో రౌండ్ ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. మంగళవారం రాత్రి 12 గంటల వరకూ ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. వరసగా ఐదు రౌండ్లు ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించింది. అయితే చివరగా బుధవారం సాగిన ఓట్ల లెక్కింపులో అదృష్టం బీజేపీ అభ్యర్థిని వరించింది. దీంతో మొదట్నుంచీ గెలుపుపై ధీమాగా ఉన్న కాంగ్రెస్ నేతలపై ఒక్కసారిగా పిడుగుపడినట్లు అయ్యింది. ఈ విజయంతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం వద్ద బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. విజేతలకు కేంద్రమంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలు అభినందనలు తెలిపారు.

# తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చపట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు. ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ .. ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారన్నారు. మల్కాజిగిరి, చేవెళ్ళ, మహబూబ్‌నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. బలమైన కేసీఆర్‌తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్ రెడ్డిని.. రేవంత్ రెడ్డే ఓడించారన్నారు. మహబూబ్‌నగర్, మల్కాజిగిరి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ .. తనను గెలిపించారా అంటూ మండిపడ్డారు. రేవంత్ కూర్చున్న సీఎం కుర్చీకి పునాది పడటానికి తాను కారణమని స్పష్టం చేశారు. "నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి నా పాత్ర కూడా ఉంది. కేసీఆర్ నియంత పాలనలో కాంగ్రెస్‌కు.. నా న్యూస్ ఆఫీస్ గాంధీ భవన్‌గా మారింది. నేను ప్రచారం చేసిన 45 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలిచింది. రేవంత్‌కు నచ్చకున్నా.. 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ లాంటి వాళ్ళకు కాంగ్రెస్‌లో స్వేచ్ఛ లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా.. కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా లేరు. గౌడ్ కోటాలో జగ్గారెడ్డి సతీమణికి కార్పోరేషన్ పదవి వచ్చింది. రెడ్డిలు పప్పు, బెల్లం లెక్క కార్పొరేషన్ పదవులు పంచుకున్నారు" అంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారు. అలాగే సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మల్లన్న ప్రెస్‌మీట్‌కు బీసీ జేఏసీ నేతలు మద్దతు తెలిపారు.

## కానరాని కార్మికుల ఆచూకీ

(మొదటి తరువాయి)

గంటకు 800 టన్నుల మట్టిని బయటికి తరలిస్తున్నా అంతకుమించి మన్ను పైనుంచి పడుతోంది. మరోవైపు టన్నెల్ బోరింగ్ మిషన్ చివరలో కార్మికులు ఇరుక్కున్నారేమోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బోరింగ్ మిషన్ చివరి వరకు విడగొట్టి దానిని బయటకు పంపాలనే యోచనతో రెస్క్యూ టీమ్‌లు కదులుతున్నాయి. ఈ సమయంలో రోబోతో పనులు చేయించాలన్న కారణంతో అధికారులు నిపుణులను పిలిపించారు. రోబోలతో సహాయక చర్యల సాధ్యా సాధ్యాలపై సమీక్ష నిర్వహించారు. రెండ్రోజులుగా సొరంగం దగ్గర మంత్రులు కనిపించడం లేదు. మరోవైపు కార్మికుల ఆచూకీ తెలియక తల్లిదండ్రులు, భార్యాపిల్లలు కన్నీరు మున్నీరవుతున్నారు. బుధవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో సహాయక చర్యలను సమీక్షించేందుకు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సహాయక బృందాల పనులను విభాగాల వారీగా విశ్లేషించారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కల్నల్ పరీక్షిత్ మెహర టన్నెల్ బోరింగ్ మెషిన్ నమూనాతో అధికారులకు టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తూ టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగంలోని శిథిలాలను తొలగిస్తున్నాయని, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ గుర్తించిన సర్ఫేస్ డిస్టర్బెన్స్ ప్రాంతాలలో మట్టితీత పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ఎడమవైపు నుంచి వాటర్ జెట్‌ల ద్వారా బురదను తొలగించే పనులు ముమ్మరంగా జరుగుతున్నా యని తెలిపారు.

## తొలిరోజు 96.58 శాతం హాజరు

(మొదటి తరువాయి)

మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 17,010 (3.42 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. హన్మకొండ, వరంగల్‌లో రెండు మాల్‌ప్రాక్టీస్ కేసులను నమోదు చేశామని తెలిపారు. ఇంటర్ బోర్డు నుంచి పరిశీలకులు సిద్దిపేట, పెద్దపల్లి, మహబూబాబాద్, వనపర్తి, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో పర్యటించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారని పేర్కొన్నారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయనీ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని నారాయణగూడలో పరీక్షా కేంద్రాలను ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య సందర్శించి తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. తనిఖీలో భాగంగా హైదరాబాద్‌లోని నారాయణగూడలో ఉన్న రత్న జూనియర్ కాలేజీ, జాహ్నవి జూనియర్ కాలేజీ, శ్రీచైతన్య జూనియర్ కాలేజీని ఆయన సందర్శించారు. భద్రతా ఏర్పాట్లు, విద్యార్థుల సీట్ల కేటాయింపు, పరీక్ష ప్రోటోకాల్ సమ్మతిని సమీక్షించారు. విద్యార్థులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తూ పరీక్షలను నిష్పాక్షికంగా, సజావుగా నిర్వహించాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు.

# టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

(మొదటి తరువాయి)

బిఆర్ఎస్ అర్థం లేని విమర్శలను పట్టించుకోబోమని అన్నారు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేంద్ర యూనివర్సిటీ సౌజన్యంతో గ్లాకోమా టెస్టింగ్ మిషన్లను నూతనంగా ఏర్పాటు చేసిన కనగల్ పీహెచ్సీలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటగా కనగల్ మండల కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని మార్చి 6 నుంచి 300 మందికి గ్లాకోమ టెస్టులు చేయనున్నామని చెప్పారు. 40 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు గ్లాకోమా టెస్టులకు సహకరించాలని కోరారు. మెరుగైన వైద్యం కోసం ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని.. తొందరలోనే ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్?సీ ఏర్పాటు చేస్తామన్నారు. కనగల్ మండల కేంద్రంలోని తిమ్మన్నగూడెం నుండి సాగర్ హైవేకు రూ.15 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని.. అతి త్వరలో రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే.. గ్రామాలలో లింకు రోడ్లను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కనగల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు చేశామని.. వచ్చే అకాడమీకి ఇయర్ నాటికి బిల్డింగ్ పూర్తి చేసి కాలేజీ ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే.. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్?కు నూతన బిల్డింగులను కట్టిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సమయంలో కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిర్విరామంగా జిల్లా మొత్తం తిరుగుతూ.. ఆయా మండలాలలోని ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్టల్స్?ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జిల్లాను సురక్షితంగా చూసుకుంటున్నారని.. ఇలాంటి కలెక్టర్ మన జిల్లాలో పని చేయడం అదృష్టమన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, మండల పీహెచ్సీ డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ను కలిసిన సీపీఐ బృందం

(మొదటి తరువాయి)

కేంద్ర ప్రభుత్వాల విధానాలు ప్రతిబింబించవని అన్నారు. అదే సందర్భంగా కాంగ్రెస్, సీపీఐల మధ్య 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారంగా సీపీఐకి రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికి ప్రస్తుతం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధిష్ఠానంతో మాట్లాడి సానుకూలంగానే స్పందించారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ పాల్గొన్నారు.

## వచ్చే నెల నుంచి భారత్‌పై సుంకాలు విధింపు

(మొదటి తరువాయి)

కెనడా దేశాలపై సుంకాలు విధించనున్నట్లు స్పష్టం చేశారు. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి అమలులోకి రానున్నట్లు ట్రంప్ ప్రకటించారు. కొన్ని దశాబ్దాలుగా అమెరికాపై కొన్ని దేశాలు అధిక సుంకాలు విధిస్తున్నాయి. యూరోపియన్ యూనియన్, చైనా బ్రెజిల్, భారత్ వంటి చాలా దేశాలు తమ నుంచి అధిక సుంకాలు వసూలు చేస్తున్నాయి. ఇది చాలా అన్యాయం అని ట్రంప్ చెప్పారు. భారత్ అమెరికాపై వంద శాతం కంటే ఎక్కువ సుంకాలు వసూలు చేస్తుంది. ఇక అమెరికా వసూలు చేసే దానికంటే చైనా రెండింతలు ఎక్కువగా సుంకాలు విధిస్తోంది. ఇప్పుడు తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత తాము కూడా సుంకాలు విధించేందుకు సిద్ధమయ్యామని ట్రంప్ తెలిపారు. ఏ దేశాలు.. తమ ఉత్పత్తులపై ఎంత టారిఫ్‌లు విధిస్తాయో.. తాము కూడా అంతే సుంకాల్ని వసూలు చేస్తామని ట్రంప్ స్పష్టం చేశారు. తన దేశం ఎదుర్కొంటోన్న ద్రవ్యోల్బణ సమస్య గురించి ప్రస్తావిస్తూ.. జో బైడెన్ పాలనలోని గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. చమురు, గ్యాస్ తవ్వకాల గురించి తన ఆలోచనలు వెల్లడించారు. ఏ దేశానికీ లేనివిధంగా మన కాళ్ల కింద ద్రవరూప బంగారం (చమురు, గ్యాస్‌ను ఉద్దేశించి) ఉందని, అది ద్రవ్యోల్బణ సమస్యను తీరుస్తుందని అన్నారు. 'ద్రవ్యోల్బణ సమస్యను పారదోలడం కోసం మేం చేసే పోరాటంలో భాగంగా ఇంధన వ్యయాన్ని వేగంగా తగ్గించడంపై దృష్టిపెట్టాం. బైడెన్ పాలనలో 100కు పైగా విద్యుత్ ఎ÷-లాంట్లు మూసివేశారు. వాటిలో చాలా ఎ÷-లాంట్లను మేం ఇప్పుడు తెరవబోతున్నాం. అందుకే నేను అధికారంలోకి రాగానే జాతీయ ఇంధన అత్యవసర పరిస్థితిని విధించాను. మన కాళ్ల కింద బంగారాన్ని తోడటం ద్వారా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు.

## 15 నెలల్లోనే రూ. 1.65 లక్షల కోట్ల అప్పు

(మొదటి తరువాయి)

లక్షల అన్నదాతలకు అండగా నిలిచి వారికి రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి.. రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసి.. రూ.6 వేల కోట్లతో రైతుబీమా చేసి.. లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందేలా చేసి.. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు.. పారిశ్రామిక, గృహావసరాలకు 24 కరెంటు అందించి.. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, సీతారామసాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి.. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచి.. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటుచేస్తే అప్పులు తప్పని రాద్దాంతం చేశారని విమర్శించారు. 15 నెలల పాలనలో రూ.1.65 లక్షల కోట్లు అప్పు చేసి.. రుణమాఫీ ఎగ్గొట్టి.. రైతుబంధు ఎగ్గొట్టి.. రైతుబీమా లేకుండా చేసి.. కరెంటుకు కోతలు వేసి.. గురుకులాలను గాలికి వదిలేసి.. కాళేశ్వరాన్ని ఎండబెట్టి.. పాలమూరు రంగారెడ్డిని పడావుపెట్టి.. శ్రీశైలం సొరంగం కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం ఇది అని కాంగ్రెస్‌పై కేటీఆర్ మండిపడ్డారు. తట్టెడు మట్టి తీసింది లేదు.. ఒక్క పథకం అమలు చేసింది లేదు.. గల్లీలో గాలిమాటలు, ఢిల్లీకి ధనం మూటలు మోసుడు తప్ప.. 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటి అని నిలదీశారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు.. నేడు అందినకాడికి అప్పులు అని విమర్శించారు.

## సంపాదకీయం

# అమెరికాకు డీప్ సీక్ షాక్

పెద్దగా ఎవరికీ తెలియని, ఓ చిన్న చైనా కంపెనీ, డీప్ సీక్ అనే ఏ.ఐ మోడల్ (కత్రిమ మేధ నమూనా)ను, ఆవిష్కరించి మొత్తం ప్రపంచంలోని సాంకేతిక నిపుణులందరినీ దిగ్భ్రమల్ని చేసింది. ప్రఖ్యాతిగాంచిన ఓపెన్ ఏ.ఐ తాజా నమూనాలతో సరిపోలే ఈ విధంగా ఈ డీప్ సీక్ ఉండటం, దీనికైన వ్యయం అతి స్వల్పంగా ఉండటం ఈ దిగ్భ్రమకు కారణం. గత నెల టెక్ ప్రపంచమంతా ఒకటే హడావుడి. ఎన్విడియా కంపెనీ ప్రాభవాన్ని ఊపిరి బిగపట్టుకొని అందరూ ఆస్వాదిస్తున్న తరుణంలో, డీప్ సీక్ వచ్చి, ప్రముఖ టెక్ కంపెనీలకు ట్రిలియన్ డాలర్ల నష్టం చేసి దు:ఖాన్ని మిగిల్చింది. ఉన్నత స్థాయి గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్ల (జిపియు)ను ఉత్పత్తి చేసే, ఈ ప్రఖ్యాత ఎన్విడియా కంపెనీ, కూడా భారీగా నష్టపోయింది. ఒకేరోజు 600 మిలియన్ల డాలర్లు కోల్పోయింది. నిజానికి చైనాకు ఉన్నత స్థాయి చిప్స్ ఎగుమతిపై అమెరికా పెట్టిన తీవ్రమైన ఆంక్షలను, తట్టుకుంటూనే, చైనా కంపెనీ డీప్ సీక్‌ను చాలా తక్కువ వ్యయంతో తయారు చేసింది. ఓపెన్ ఏ.ఐ, ఆంత్రోపిక్, గూగుల్, మెటా లాంటి కంపెనీలు పెడుతున్న ఖర్చులో అది 3-5 శాతం కూడా ఉండదు.

### ఆంక్షల మధ్య ఎదిగిన డీప్ సీక్

ఇమేజ్ డేటా లను జి.పి.యు లు ప్రాసెస్ చేస్తాయి. ఇప్పుడివి అన్ని ఏ.ఐ మోడళ్లలోనూ వాడుతున్నారు. జి.పి.యు లను చైనాకు అందుబాటులో లేకుండా చేయాలని అమెరికా చూసింది. కొద్ది ఇన్వెస్ట్‌మెంట్లతో, చిన్న చిన్న టీమ్‌లతో మౌలికమైన ఏ.ఐ మోడళ్లను తయారుచేసే పనికి ఎవరు పూనుకున్నా, వ్యర్థమని, అమెరికన్ టెక్ దిగ్గజాలతో పోటీ పడలేరనీ అనేవారు. పోయిన సంవత్సరం భారతదేశ పర్యటనలో, 'ఓపెన్ ఏ.ఐ గురు'గా ప్రాచుర్యంలో ఉండే శామ్ ఆల్ట్ మన్ కూడా ఈ మాట అన్నాడు. ఇండియన్ టెక్ గురు నందన్ నీలేఖరి కూడా దాదాపు ఇదే అన్నాడు. మౌలికమైన ఏ.ఐ మోడళ్లను తయారు చేసే పని జోలికి ఇండియా పోకూడదని, వాటిని వాడుకోవడం మాత్రం చేయాలని, తయారీ నియంత్రణలను అమెరికాకు వదిలేయాలని ఆయన అన్నాడు. అయితే, ఈ అభిప్రాయంతో గట్టిగా విభేదించిన అరవింద్ శ్రీనివాసన్ (పర్‌ప్లెక్సిటీ అనే ఏ.ఐ కంపెనీకి సహ వ్యవస్థాపకుడు, సిఇఓ కూడా) లాంటి వాళ్లూ లేకపోలేదు. శామ్ ఆల్ట్‌మన్ చెప్పింది తప్పని డీప్ సీక్ రుజువు చేసింది. దానిది చాలా తక్కువ బడ్జెట్. కానీ మిలియన్ల డాలర్లు ఖర్చు పెట్టే పెద్ద కంపెనీలతో ఢకొన్నది. అది కూడా హార్డ్ వేర్‌పై అమెరికా పెట్టే అనేక నియంత్రణలను తట్టుకొని. ఇటువంటి నియంత్రణలకు పనికి వచ్చే విధంగా ఎన్విడియా కంపెనీ చైనా మార్కెట్ కోసమే హెచ్ 800 చిప్స్‌ను ప్రత్యేకంగా తయారు చేసింది. అయితే శాస్త్ర సాంకేతిక పురోగమనాలను, వ్యాపార ఆంక్షలతో అడ్డుకోలేరనే చారిత్రక సత్యం టెక్ ప్రపంచానికి ఇప్పుడిప్పుడే అవగతం అవుతున్నది. ఏ.ఐ మోడళ్లు మామూలివి కావు. మన ప్రశ్నలకు జవాబు చెప్పే, మంచి సంక్షిప్తీకరణలు చేసే, గూగుల్ సెర్చ్ కంటే మెరుగ్గా ఉన్నట్లనిపించే, చాట్ జిపిటి చాట్ బోట్స్ లేదా డీప్ సీక్ చాట్ బోట్స్ కాదు. చాట్ జిపిటి కూడా ఇంటర్నెట్‌లో ఉన్న సమాచారమే ఇస్తుంది తప్ప, కొత్త విషయం చెప్పదు. కానీ ఈ కొత్త ఏ.ఐ నమూనాలు, తార్కికంగా వ్యవహరిస్తాయి. సరికొత్తవి నేర్చుకుంటాయి. వీటినే రీజనింగ్ మోడళ్లు (తర్కించే నమూనాలు) అంటున్నారు. మానవ మేధను అనుకరించాలనుకొని, పెద్దగా సఫలం కాలేకపోతున్న ఆర్టిఫీషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఎజిఐ) కూడా ఈ రీజనింగ్ మోడళ్ల దారిలో నడవాల్సిందే. ఇప్పుడు జరుగుతున్న పరిశోధనలన్నీ, ఈ రీజనింగ్ మోడళ్లలోనే జరుగుతున్నాయి. ఇక్కడే డీప్ సీక్ సాధించిన ఘనత ఉంది. శక్తివంతమైన అమెరికన్ డిజిటల్ కంపెనీల కంటే ఎక్కువగా గానీ, లేదా కనీసం దానితో సరి సమానంగా గాని డీప్ సీక్ వెళ్లిందని అంటున్నారు. ఏఐ విషయంలో 'అమెరికాను చైనా కబళిస్తోందా?' అంటూ పత్రికా శీర్షికలు పెడుతున్నారు.

అయితే అమెరికన్ కంపెనీలను దిమ్మెర పోయేట్టుగా చేసింది మరొకటుంది. ఏ.ఐ లో అమెరికన్ టెక్ కంపెనీలను చైనా దాటుకొని వెళ్లిందనేది పక్కన పెడితే, 8 బిలియన్ల కోట్ల డాలర్ల విలువ కూడా చేయని ఒక కంపెనీ, పెద్దగా గత అనుభవం లేని కంపెనీ, అతి తక్కువ ఖర్చుతో ఈ ఫలితాన్ని సాధించడం ఏ విధంగా సాధ్యమైంది? అనేది వారి ప్రశ్న. ఓపెన్ ఏ.ఐ తో సరితూగే నమూనాను, రెండు నెలల్లోనే, ఆరు బిలియన్ల డాలర్లు మాత్రమే ఖర్చు పెట్టి ఏ విధంగా సాధించారనేది ఒక పెద్ద ప్రశ్న. పైగా, ఈ విజయాన్ని, ఎన్విడియా కంపెనీ ఇచ్చిన హెచ్ 800 లాంటి, తక్కువ సామర్థ్యపు చిప్స్‌ను వాడి సాధించారు. చైనా సాంకేతిక నాణ్యతలంటే ఒక తీవ్రమైన అపనమ్మకం చాలామందికి ఉంది. దాన్ని పటాపంచలు చేయడానికే చైనా డీప్ సీక్‌ను ఓపెన్ సోర్స్ చేసింది. తమ పరిశోధనల గురించిన వివరమైన వ్యాసాలను ప్రచురించింది.

### క్వాంట్‌లు అంటే

ఇంతకూ ఈ డీప్ సీక్ కి వెనుక ఏ కంపెనీ ఉంది? ఎవరెవరున్నారో? చూద్దాం. ఫైనాన్షియల్ ప్రపంచంలో వారిని క్వాంట్స్ అంటారు. వీళ్లు గణిత శాస్త్రాన్ని, కంప్యూటర్ ప్రోగ్రాముల మోడళ్లను అనుసంధానం చేసి పని చేస్తారు. 2008లో వచ్చిన వాల్ స్ట్రీట్ కుప్పకూలి, సబ్ ప్రైమ్ సంక్షోభం రావడానికి వీళ్లనే కారణంగా చూపిస్తారు. ఆ విధంగా వీరికి చెడ్డ పేరు కూడా కొద్దిగా వచ్చింది. కానీ వీళ్ళు లేకపోతే ఈ ఫైనాన్స్ ప్రపంచానికి గడవదు. డీప్ సీక్ వెనుక ఉన్నది లియాంగ్ వెంగ్ ఫెంగ్ అనబడే ఒక క్వాంట్. 2012లో తాను మదుపు చేసిన 12 బిలియన్ల డాలర్లలో, మూడో భాగం వరకు పోగొట్టుకున్నాడు. మిగిలిన కొంచెం డబ్బులతో, మరికొందరు క్వాంట్‌లను టీమ్‌గా చేసి, కృత్రిమ మేధ వైపు మళ్ళించాడు. అయితే డీప్ సీక్ కొత్త గణిత విజ్ఞానాన్నేమీ కనుక్కోలేదు. వాళ్లు చేసిందంతా, కొంచెం ఇంజనీరింగ్ తెలివి ఉపయోగించి, రెండు కొత్త మోడళ్లను సృష్టించడమే. కంప్యూటింగ్ వైపు డబ్బులు వెదజల్లితే సమస్యలు అవే పరిష్కారం అవుతాయి. అని చాలామంది లాగా వాళ్లు అనుకోలేదు. ఓపెన్ ఏ.ఐ, ఆంత్రోపిక్ కంపెనీల నమూనాలతో సరి సమానమైన ప్రపంచ స్థాయి నమూనాలతో డీప్ సీక్‌ను పోల్చవచ్చని, ప్రఖ్యాత టెకి జాఫ్రి ఇమాన్యుయేల్ అభిప్రాయపడ్డారు. కానీ ఈ కంపెనీలు పెట్టిన ఖర్చుతో పోల్చుకుంటే, డీప్ సీక్‌కు ఆయన ఖర్చు 5 శాతం మాత్రమే. ఇమాన్యుయేల్ అంచనా ఏమంటే, డీప్ సీక్ మిగిలిన ప్లాట్ ఫామ్స్ కంటే 40-50 రెట్లు మెరుగ్గా పనిచేయగలదని. డీప్ సీక్ మోడళ్లను పబ్లిక్ డొమైన్‌లో పెట్టారు. అంతేకాదు మార్పులు చేర్పులకు వీలుగా, గిట్ హబ్ లాంటి వాటిలో కూడా వాటిని విడుదల చేశారు.

# బిజెపి పునర్విభజన రాజకీయం !

దక్షిణాదిలో బిజెపి పెద్దగా పట్టు సాధించలేకపోతోంది. తమిళనాడు, కేరళలో అడుగు పెట్టడమే కష్టంగా ఉంది. గత దశాబ్దంగా ఎంతగా ప్రయత్నించినా ఒక్కసీటు సాధించడం కష్టంగా మారుతోంది. ఈ క్రమంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త ఆందోళనలకు దారితీస్తున్నది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. అయితే అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరిగే బదులు తగ్గుతాయన్న ఆందోళన ఇప్పుడు దక్షిణాది నేతల్లో కలవరానికి గురి చేస్తోంది. 2011 జనాభా లెక్కలు తీసుకుంటే, అప్పటికీ ఇప్పటికీ దక్షిణాదిలో జనాభా తగ్గింది. ఈ లెక్కన సీట్లు పెరగాల్సింది పోయి తగ్గే ప్రమాదం ఉంది. ఇదే విషయమై ప్రధానంగా తమిళనాడు సిఎం స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా పిల్లలను కనాలని నవదంపతులకు పిలుపునివ్వడం కూడా జరిగింది. రాజ్యాంగ బద్ధంగా జరగాల్సిన ఈ పునర్విభజన రాజకీయ విభజనగా మారడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజ్యాంగంలోని 82వ అధికరణం ప్రకారం ప్రతి పదేళ్లకు ఒకసారి జనాభా లెక్కలు జరిపించాలి. మార్పులు చేర్పులను బట్టి చట్టసభల నియోజకవర్గాల సంఖ్యలు, హద్దులు సవరణలు చేయాల్సి వుంటుంది. ఎందుకంటే జనాభా అధికంగా వున్నా తక్కువగా వున్నా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటుకు ఒకే విలువ వుండాలి. ఎమర్జన్సీలో తెచ్చిన 42వ రాజ్యాంగ సవరణలో నియోజకవర్గాల పునర్విభజన స్తంభింపచేశారు. ఆ సమయంలోనే జనాభా నియంత్రణపై ప్రత్యేక కేంద్రీకరణ పెట్టారు. జనాభాను తగ్గించే చర్యల కోసం రాష్ట్రాలను ప్రోత్సహించారు. అప్పటికి దక్షిణాది రాష్ట్రల్లో 6 నుంచి 10 శాతం పెరుగుదల వుంటే ఉత్తరాదిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, యు.పి, బీహార్ లలో 12 నుంచి 15 శాతం వుండింది. కనుక జనాభా నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలనీ ఇరవయ్యేళ్ల తర్వాతనే పునర్విభజన చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమయంలో జనాభా తగ్గితే సీట్లు తగ్గించడం సరికాదు గనక పార్లమెంటు స్థానాల సంఖ్యను 2001 వరకూ స్తంభింపచేశారు. అందువల్ల సీట్ల స్వరూపంలో అనేక మార్పులు జరిగినా మొత్తం ఎంపిల సంఖ్యలో మార్పు రాలేదు. సరిహద్దుల మార్పు తప్ప ఆ యా రాష్ట్రాల వారీగా వున్న సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా నియోజకవర్గాల పునర్వి భజన పక్రియను 2026 వరకూ వాయిదా వేస్తూ 2002 రాజ్యాంగ సవరణ చట్టం తీసుకొచ్చారు. దీంతో ఇప్పటి వరు ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సి ఉంది. ఈ సమయంలో గందరగోళం చెలరేగుతోంది. ఉన్నసీట్లు తగ్గిస్తే తమకు పార్లమెంటులో పట్టు లేకుండా పోతోందన్న ఆందోళన



మొదలయ్యింది. నిజానికి ఇదో కీలకమైన అంశం. విధాన నిర్ణయం కూడా. ఇలాంటి కీలకాంశాలపై పారదర్శకంగా సమగ్రంగా చర్చ జరగాలి. దక్షిణాది నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్న వేళ కేంద్రం మాత్ర స్పష్టమైన ప్రకటన చేయడం లేదు. ఏకపక్ష నిర్ణయాలు లేకుండా చూడడం కేంద్ర ప్రభుత్వ విద్యుక్త ధర్మం. ఎలాగూ దక్షిణాదితో వచ్చే లాభం లేదు కనుక సీట్లు తగ్గిస్తేనే మంచిదన్న కుత్సిత ఆలోచన ఏదైనా ఉందా అన్న అనుమానాలు కూడా వస్తున్నాయి. అధ్యక్ష తరహాను తలపించే విధంగా కేంద్రీకృత పెత్తనానికి బిజెపి యత్నిస్తోందని అనేక ఆరోపణలు సైతం ఉన్నాయి. అదే సమయంలో అంతా రాజ్యాంగబద్ధంగా పద్ధతి ప్రకారమే జరగడానికి చర్యలు అవసరం. నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త సవాళ్లకు దారితీస్తున్నది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కల తర్వాత జరగాల్సిన పునర్విభజన అనేక కారణాల వల్ల సందేహాస్పదమై పోయింది. దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గిపోతుందనీ, ఒకవేళ పెంచినా వాటి వాటాగా రావలసిన పెరుగుదల రాదనీ స్టాలిన్ విమర్శ చేస్తున్నారు. అయితే హోం మంత్రి అమిత్ షా ఎవరి సీట్లూ తగ్గబోవని ప్రకటించారు. అసలు

పునర్విభజన ఏ ప్రాతిపదికపై జరుగుతుందో చెప్పాలని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి గట్టిగా కోరుతున్నారు. దక్షిణాదిపై బిజెపి, కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా అమిత్ షా హామీలను నమ్మలేమని వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల నోరు నొక్కేందుకు పునర్విభజన అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన జరుగుతుంది, ఇప్పుడున్న సీట్లు ప్రస్తుత జనాభా ప్రకారమే వుంటాయా అని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ కూడా కేంద్రం అందరితో చర్చించి అడుగు వేయాలనీ, సందేహాలు తొలగించాలని వ్యాఖ్యానిం చారు. అయితే జమిలి ఎన్నికల బిల్లుతో ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సిద్ధం అవుతున్న వేళ ఈ ఆందోళనపై స్పష్టత రావాల్సి ఉంది. 1976 తర్వాత కాలంలో దక్షిణాది రాష్ట్రాలైన్ర కేరళ, తమిళనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తర్వాత ఏ.పి, తెలంగాణలు జనాభా తగ్గింపులో గణనీయమైన ప్రగతిని సాధించాయి. తమిళనాడులో సంతానోత్పత్తి రేటు 2001 నాటికే 2.0గా వుంది. అంటే జనాభా స్థిరీకరణ దశకు చేరింద ని అంచనా వేశారు.

అమిత్ షా ప్రకటనను బట్టి చూస్తే 2026లో ఈ పక్రియ చేపట్టడం తథ్యంగా కనిపిస్తుంది. అయితే ఇప్పుడు కేవలం జనాభాను బట్టి సీట్లు నిర్ణయించేట్టయితే తక్కువ జనాభా వున్న దక్షిణాదిన సీట్లు తగ్గితే ఇప్పటికే చాలా ఎక్కువగా వున్న యు.పి, బీహార్ వంటి వాటికి ఇంకా పెరుగుతాయి. సగటు జనాభాను చూస్తే వేరే తేడాలుంటాయి. ఉదాహరణకు నాలుగు కోట్ల జనాభా వున్న తెలంగాణకు 17 లోక్‌సభ సీట్లున్నాయి. 12.6 కోట్ల జనాభా వున్న బీహార్‌కు 40 సీట్లున్నాయి. సగటున తెలంగాణకు 23 లక్షల మందికి ఒక సీటు వుంటే బీహార్‌లో సగటున 32 లక్షల మందికి ఒక సీటు వున్నట్టు లెక్క. అందులోనూ జనాభాను బట్టి దామాషా ప్రాతిపదికన పెంచేట్టయితే ఆ ఫార్ములాను బట్టి ఈ తేడా ఇంకా విపరీతంగా మారొచ్చు. సాంకేతికంగానేగాక రాజకీయంగానూ ఈ మార్పులకు చాలా ప్రభావం వుంటుంది. బిజెపి ఎన్నిఎత్తులు వేసినా దక్షిణాదిన స్వంతంగా అధికారంలోకి వచ్చేంతగా బలం పెంచుకోవడంలో సఫలం కాలేకపోయింది. కర్ణాటక మినహా ఇతర చోట్ల ప్రత్యక్ష, పరోక్ష మిత్రులపైనే ఆధారపడి వుంటున్నది. ఇలాంటి సమయంలో పునర్విభజన పేరిట ఉత్తరాదిన సీట్లు పెంచి దక్షిణాదిన తగ్గించేలా రాజకీయ ఎజెండాతో ముందుకు పోతుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.

# గురి తప్పకూడదు

విలు విద్య పరీక్షకు సంబంధించి 'నీకేం కనబడుతోంది నాయనా అని ద్రోణాచార్యుడు అడగ్గా 'నాకు చెట్టు కాదు.. దాని కొమ్మలు కాదు, పిట్ట కూడా కాదు.. పిట్టకన్ను మాత్రమే కనబడుతోంది గురు వర్యా ' అని బదులిచ్చాడట అర్జునుడు. ఇప్పుడీ భారత కథకు, ప్రస్తుత రాజకీయాలకు ఎంతో సంబంధముంది. రాష్ట్రంలో తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక పట్టభద్రుల నియోజకవర్గం, మరో ఉపాధ్యాయ నియోజకవర్గంలో బీజేపీ, దాని మద్దతుదారులు గెలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకున్న ఆ పార్టీ, ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఎంపీ ఎన్నికలకు ముందు బీజేపీని నిలువరించేందుకోసం ఏర్పడ్డ ఇండియా బ్లాక్ కాషాయ పార్టీ సీట్లను తగ్గించగలిగినా, అధి కారంలోకి రావటాన్ని మాత్రం అడ్డుకోలేక పోయింది. ఆ తర్వాత వివిధ రాష్ట్రాల్లో ముఖ్యంగా ఢిల్లీలో జరిగిన ఎన్నికల ఫలితాలను చూశాం. ఆప్, కాంగ్రెస్‌లే ఆయా ఫలితాలకు పూర్తి బాధ్యత వహించాలనే విమర్శలు వెల్లువెత్తిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ఇటీవల తెలంగాణ లోని రాజకీయ పరిస్థితులను సైతం నిశితంగా పరిశీలిస్తే 'ఉత్తరాదిన తలెత్తిన వైఫల్య'మే ఇక్కడా స్పష్టమవుతోంది. కొద్ది నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ ప్రధాని మోడీని 'బడే భారు' అని పొగడటాన్ని పలువురు ఆక్షేపించారు. 'రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రానికి అనేక విషయాల్లో సంబంధాలుంటాయి, తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులు, నిధుల గురించే నేను మోడీని అలా పొగడాల్సి వచ్చింది ' అంటూ సీఎం సమర్థించుకోజూసినా ఆయనపై




విమర్శలు ఆగలేదు. ఇటీవల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన సందర్భంగా మరోసారి అలాంటి వ్యాఖ్యలనే చేసిన రేవంత్ వ్యవహారశైలిపై ఇప్పుడు చర్చోపచర్చలు కొనసాగుతున్నాయి. 'మోడీ మంచోడే, ఆయన రాష్ట్రానికి మంచే చేయాలని చూస్తున్నారు, కానీ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు ' అంటూ వ్యాఖ్యానించటం ద్వారా మాజీ పీసీసీ అధ్యక్షుడైన ముఖ్యమంత్రి మరోసారి చర్చకు తెరలేపారు. దేశానికి ప్రమాదకరంగా పరిణమించిన బీజేపీని నిలువరించేందుకు, దాన్ని ఓడించేందుకు జాతీయ స్థాయిలో ఇండియా బ్లాక్, దాని భాగస్వామ్య పక్షాలు కృషిచేస్తున్న క్రమంలో ఆ బ్లాక్‌కు పెద్దన్న అయిన కాంగ్రెస్ సీఎంగా ఉన్న రేవంత్ ఇలాంటి కామెంట్లు చేయటం విస్మయాన్ని కలిగిస్తోంది. మోడీ మంచోడే అయితే, ఇక బీజేపీని వ్యతిరేకించాల్సిన పనేముంది? సీఎం చెప్పినట్టు రాష్ట్రానికి మంచి చేయాలనే తలంపే మోడీకి ఉంటే, విభజన హామీలు ఎందుకు అటకెక్కినట్టు? పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర బడ్జెట్‌లో రూ.15 వేల కోట్ల నిధులిచ్చిన మోడీ తెలంగాణకు చిల్లిగవ్వ కూడా ఎందుకివ్వనట్టు? ఒకవేళ నిజంగా రాష్ట్రానికి మంచి చేయాలని మోడీ తలిస్తే కిషన్‌రెడ్డి అడ్డుకోగలరా? ఆపగలరా? అనే సూటి ప్రశ్నలకు సీఎం సమాధానం చెప్పాల్సి ఉంటుంది. గత లోక్‌సభ ఎన్నికల్లోగాని, ఇప్పటి ఎమ్మెల్సీ ఎన్నికల్లోగానీ ప్రతిపక్ష 'బీఆర్ఎస్ కోరుకున్నదే' జరిగిందనే విశ్లేషణలూ వచ్చాయి. కాంగ్రెస్‌పై కోపంతో ఎంపీ ఎన్నికల్లో అనేక సీట్లలో తన ఓటు బ్యాంకునంతటినీ గంపగుత్తగా 'కమలానికి' తాకట్టు పెట్టిందనే ఆరోపణలను కారు పార్టీ ఎదుర్కొన్నది. ఫలితాలు చూస్తే ఇది నిజమేననే సందేహాలు రాకమానవు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఇదే వ్యూహాన్ని అనుసరించిన 'గులాబీ దళపతి' మూడు స్థానాల్లోనూ తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టకుండా 'కాషాయ పార్టీకి' ఎర్రతివాచీ పరిచారనే అభిప్రాయం నెలకొంది. రాష్ట్ర ప్రయోజనాలకు గోతులు తీస్తున్న బీజేపీ పట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు అనుసరిస్తున్న ఈ రకమైన రాజకీయ విధానాలు తెలంగాణకు, ఇక్కడి ప్రజానీకానికి తీవ్ర ప్రమాదమని అభ్యుదయవాదులు, సామాజికవేత్తలు నెత్తీనోరు బాదు కుంటున్నారు. అయినా 'నేనోడినా ఫరవాలేదు, వాడు మాత్రం గెలవొద్దు అనే పద్ధతుల్లో బీఆర్ఎస్ వ్యవహరిస్తుండటం శోచనీయం. రాష్ట్రంలో పరిస్థితులు ఇంత సంక్లిష్టంగా ఉన్న సమయంలో ముఖ్యమంత్రి హోదాలో తెలంగాణ కాంగ్రెస్‌ను ముందుండి నడిపిస్తున్న సీఎం చూపు 'మిగతా అంశాల చుట్టూ కాకుండా' పిట్ట కన్నులాంటి 'బీజేపీ'పైన్నే ఉండాలి. అలా లేకపోవటం వల్లే గులాబీ పార్టీ ఇక్కడ చతికిలబడిందనే నగసత్యాన్ని ఆయన మరువరాదు.

ఎడిటర్ : రత్నం నాగరాజు RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయిలో భూపాలపల్లి జట్టు ప్రతిభ





**-బహుమతి పొందిన జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా క్రీడా అధికారి రఘు**

**-మరోసారి సత్తా చాటిన భూపాలపల్లి జట్టు**

**గణపురం మార్చి5 తరంగాలు :**
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సీనియర్ 45 సంవత్సరాల బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో భూపాలపల్లి జట్టు సత్తా చాటింది. బాల్ బాడ్మింటన్ టోర్న మెంట్ ఫ్రెండ్స్ క్లబ్ చొడవరం ఆధ్వర్యంలో చోడవరం లో ఈనెల 1,2, రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించగా భూపాలపల్లి జిల్లా బాల్ బాడ్మింటన్ జట్టు హైద్రాబాద్ జట్టుతో హోరా హోరి పోరాడి రెండు జట్లు సమవుజ్జీలుగా నిలిచారు. రన్నర్స్ గా గెలిపొందారు.భూపాలపల్లి జట్టు కెప్టెన్ మాడిశెట్టి రవిందర్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభకనబరిచిన భూపాలపల్లి జట్టు సభ్యులు అమద్ పాషా, సదయ్య వెంకన్న శ్రీనివాస్, ఐలయ్య, కుమార్ లు తొలసారిగా ఈ విజయాన్ని సాధించారు. విచేతలకు ఆంధ్రప్రదేశ్ చోడవరం ఎమ్మెల్యే సూర్యన నాగ సన్యాసిరాజు చేతుల మీదుగా షీల్డ్ తో పాటు నగదు రూ. 8 వేలు భూపాలపల్లి జట్టుకు అందజేశారు.విజేతలుగా నిలిచిన భూపాలపల్లి జట్టుకు జిల్లా క్రీడా అధికారి చిద్ర రఘు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టుకు భూపాలపల్లి జిల్లా' బాల్ బాడ్మింటన్ అధక్షులు తిరుపతి, కారిదర్శి సాంబయ్య, కోశాధికారి, రవిందర్, గణపురం మండల అధ్యక్షుడు మోట పోతుల చందర్ గౌడ్ క్రీడాకారులు సతీష్ మల్లేష్, శంకర్, రాజు కానిస్టేబుల్ సతీష్ గుండెబోయిన తిరుపతి, దుర్గయ్య, రవి, బుచ్చిరెడ్డి, వీర స్వామి అభినందనలు తెలిపారు.

# వేములవాడలో జరిగే డిహెచ్ పిఎస్ రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలి

**మండల కేంద్రంలో కరపత్రాల ఆవిష్కరణ**



**గణపురం మార్చి 5 తరంగాలు:**
మార్చి 11, 12 ,13, తేదీల్లో వేములవాడలో నిర్వహించే దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాలని డిహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి భద్రయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం గణపురం మండల కేంద్రంలో వేములవాడ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ హక్కుల సాధన కోసం డిహెచ్ పిఎస్ నిర్వహిస్తున్న రాష్ట్ర సమావేశాలకు కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశాల్లో అన్ని విషయాలపై సమగ్ర చర్చ జరగనుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్ల శంకరయ్య, చిలివేరు ఉదయాకర్, ఎల్కేటి సాంబయ్య, అమృత రాజేశ్వరి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి బాసటగా నిలిచిన బాలవికాస





**-గ్రామీణ మహిళల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపుతున్న బాల తెరిసా జింగ్రాస్**

**-బాలవికాస వల్లే పొదుపు చేయడం అలవర్చుకున్నా**

**-సామాన్య కూలీ నుండి నలుగురికి సాయం చేసే స్థాయిలో ఉన్నాం**

**-నేటితరం మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న మహిళా రైతు గూడెల్లి సుగుణమ్మ**




bala vikasa

**వర్ధన్నపేట ప్రతినిధి ,05మార్చి,తరంగాలు :**
నేడు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారంటే బాలవికాస బాసటగా నిలవడమేనని మహిళా రైతు గూడెల్లి సుగుణమ్మ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా సుగుణమ్మ పంచుకున్న మాటలు ఇలా ఉన్నాయి. రాయపర్తి మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన ఓ సాధారణ మహిళ అయిన గూడెల్లి సుగుణమ్మ ఆమె భర్త నరసయ్య దంపతులకు నలుగురు సంతానం. ఇద్దరు కూతుర్లు,ఇద్దరు కుమారులు.ప్రతిరోజు సుగుణమ్మ కూలీ పనులకు వెళ్తూ ఆమె భర్త నరసయ్య ఓ భూస్వామి వద్ద జీతం ఉండేవాడు.వీరు ఇరువురు నిరక్షరాస్యులు కావడంతో తమ పిల్లలని ఉన్నతమైన చదువులు చదివించాలని కోరిక ఉండేది.2002 సంవత్సరంలో గన్నారం గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా గ్రామంలో సంఘాలు ఏర్పాటు చేశారు.ఆ సమయంలో గ్రామాల్లో డ్వాక్రా సంఘాలు కూడా ఉండేవి కావు. అలాంటి సమయంలో ఎవరు డబ్బులు పొదుపు చేసుకోవాలని చెప్పినవారు లేరు. బాలవికాస సంఘంలో ఒక మహిళగా చేరి నెల నెల గ్రూపు మీటింగ్లకు రావడం వల్ల పొదుపు ఎలా చేసుకోవాలో కుటుంబాన్ని ఎలా చక్కదిద్దుకోవాలో నేర్చుకోవడమే కాక మాలో ధైర్యం పెరిగింది. నలుగురిలో మాట్లాడే శక్తిని సహాయం చేసే గుణాన్ని పెంచుకున్నాను.బాలవికాస సంస్థ వ్యవస్థాపకురాలు బాలమ్మ ఎన్నో విధాలుగా ఎంతో మందికి సేవలు అందిస్తున్నారు. బాలమ్మను స్ఫూర్తిగా తీసుకొని నాకు చేతనైన సహాయాన్ని చేయాలని నేర్చుకున్నాను.అదేవిధంగా ఎంతో కొంత సహాయం చేస్తున్నాను. వ్యాపారం ఎలా చేయాలనేది ట్రైనింగ్ ల ద్వారా నేర్చుకొని నా భర్త నేను ఏదో ఒక వ్యాపారం చేయాలనే ఆలోచన కలిగింది.ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మేము తోటలు పెంచాలని ఆలోచనలు కలిగించుకొని మొదటగా 50 వేల రూపాయల పెట్టుబడితో ఒక మామిడి తోటను కౌలుకు తీసుకోవడం జరిగింది. ఆ తోటలో నలుగురం పని చేయగా ఖర్చులు పోను రెండు లక్షల రూపాయల ఆదాయం సమకూరింది.ఇలా వ్యాపారం చేయడం బాగుందని ఇంకా ఎక్కువగా కష్టపడితే ఎక్కువ ఆదాయం వస్తుందని రెండవసారి లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టాం.దీంతో మరింత లాభం వచ్చింది.ఇలా మా జీవితంలో ఒక్కో మెట్టు ఎదగాగలిగాం.ఇద్దరు కూతుర్ల పెళ్లిళ్లు చేశామని వారు వారి పిల్లలతో చాలా సంతోషంగా జీవిస్తున్నారు.తమ పెద్ద కుమారుడు అనారోగ్య కారణాల వల్ల మరణించగా చిన్న కుమారుడిని ఎలాగైనా ఉన్నత చదువులు చదివించి మంచి ఉద్యోగం సాధించాలని చాలా కష్టపడ్డాం.ఎన్నో బాధలు,అవమానాలను భరించాం.కానీ తన చిన్న కుమారుడు నేడు ఒక ఉన్నత స్థాయిలో దేశానికి సేవ చేసే ఆర్మీ ఉద్యోగం చేయడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. మంచి ఇల్లు కట్టుకున్నాం.ఏమి లేని నేను నేడు 15తులాల బంగారం కొనుక్కున్నాను.రెండు ప్లాట్లు కట్టుకున్నాను. సుగుణమ్మ అంటే బాలవికాస సుగుణమ్మ అనే పేరును పొందాను.గ్రామంలోనే కాదు చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు కూడా నన్ను ఎంతో గౌరవిస్తారు.సుగుణమ్మ ఆమె భర్త ఇద్దరు ఎంతో కష్టపడుతారు.ఎంత చిన్న పనైనా పెద్ద పనైనా విసుగు చెందకుండా ఓపికతో చేస్తారు.సమాజంలో ఇంత మంచి గుర్తింపు రావడం అంటే అది బాలవికాస, బాలమ్మ ఇచ్చిన ప్రేమ, సేవా స్ఫూర్తి ద్వారానే అని గొప్పగా చెప్పుకుంటాను.ఒకప్పుడు దేనికి పనిరాను అనుకునే నేను ఇంతమందిలో గౌరవంగా బ్రతకగలుగుతున్నాను.ఇప్పుడు కుటుంబంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చాలా సంతోషంగా ఉన్నాం.ఈ సంవత్సరం 10 నుండి 15 లక్షల పెట్టుబడి పెట్టి పది మందికి ఉపాధి కల్పించాను.నా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాను.నేను అభివృద్ధి కావడమే కాదు గ్రామంలో బాలవికాస సంస్థ ద్వారా వాటర్ ప్లాంటును ఏర్పాటు చేసుకోవడం, చెట్లను పెంచడం,వీధులలో సోలార్ విద్యుత్ దీపాల ఏర్పాటు,అనేక విధాలుగా మా గ్రామాన్ని అభివృద్ధి పరుచుకున్నాం.ఈరోజు నన్ను ఈవిధంగా గుర్తించి ప్రోత్సహించడం చాలా బాగుంది.

# ప్రజాధనం వృధా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి

**బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు**



**గణపురం మార్చి 05 తరంగాలు:**
ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లొ చేరిన10 మంది ఎమ్మెల్యే ల పై అనర్హత వేటు వేయకూడదని సుప్రీంకోర్టు లాయర్లకు 22 లక్షల లు ఫీజుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న ప్రజాధనాన్ని తన పార్టీ కోసం వాడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుకు నిధులు లేవంటూ ప్రజా ధనాన్ని పార్టీ కోసం వాడుతున్నారని వారిపై అనర్హత వేటు పడితే నష్టం ప్రభుత్వానికా లేక పార్టీ కా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఉన్నారు.

# సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ కు శ్రీకారం చుట్టిన ఆర్ అండ్ బి అధికారులు

**త్వరలో ప్రారంభం కానున్న పనులు**



**గణపురం, మార్చి 05 తరంగాలు:**
మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులకు ఆర్ అండ్ బి అధికారులు శ్రీకారం చుట్టారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా 50 ఫీట్ల వెడల్పుతో మార్కింగ్ చేశారు. ఆర్ అండ్ బి ఏఈ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో కొలతలు పూర్తి చేశారు. సుమారు 18 కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నాయి. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఎఈ నవీన్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ తదితర సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్యే కెఆర్ నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్



**వర్ధన్నపేట ప్రతినిధి ,మార్చి,తరంగాలు :**
ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజుకు వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుపత్రి భానుప్రసాద్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పుట్టినరోజు సందర్భంగా హనుమకొండలోని ఆయన నివాసంలో వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఫోటో ఫ్రేమ్ అందజేశారు.ఈ సందర్భంగా భానుప్రసాద్ మాట్లాడుతూ నిత్యం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యే నాగరాజుకు భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలను ప్రసాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





తరంగాలు Tharangalu Daily News Paper

## బాపునగర్ సీసీ రోడ్ల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ 05మార్చి,తరంగాలు**
కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని బాపు నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ డెవలప్మెంట్ ఫడ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 24,50,000 రూ మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దయ్య ,ఆగమయ్య, జెస్సి, ఈశ్వర్, వీరేష్ , మల్లికార్జున్ రావు, బాపు నగర్ కాలనీ అధ్యక్షులు జగదీష్ గౌడ్, డివిజన్ నాయకులు ఎండీ . జాకీర్, రాధాకృష్ణ, ఖయుమ్, ప్రదీప్, రాజు గౌడ్ మహిళ నాయకురాలు ఏ -బ్లాక్ ప్రధాన కార్యదర్శి అశ్విని, డివిజన్ మహిళ అధ్యక్షురాలు సుజాత మరియు జ్యోతి, లత, సంగీత, మమత, హైమావతి రెడ్డి, సంగమ్మ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మహాదేవపురం కమలమ్మ నగర్ లో సిసి రోడ్లు మంజూరైన కాలనిలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ 05మార్చి, తరంగాలు :**
పరిధిలోని 125 డివిజన్ మహాదేవపురం కమలమ్మ కాలనీ నివాసుల విన్నపం మేరకు 60 లక్షలతో సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయా కాలనీలలో పర్యటించడం జరిగింది.అనంతరం కమలమ్మ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మహాదేవపురం కమలమ్మ కాలనీవాసుల కల నెరవేరింది అన్నారు. నియోజకవర్గం అన్ని డివిజన్ల అభివృద్ధి నా లక్ష్యం అన్నారు. కమలమ్మ కాలనీ వాసుల తరుపున ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్,వెంకట్ రెడ్డి, యాదవరావు,రమణారెడ్డి,శ్రీనివాసరావు, రామచంద్ర రెడ్డి,దిలీప్,ప్రవీణ్,ప్రభాకర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,నవీన్ రావ్,కోటేశ్వరరావు, భాస్కర్, కాంతారావు, నారాయణరెడ్డి ,విజయ్,రాజిరెడ్డి, రామకృష్ణ, నాగరాజు, సింహాచలం, మల్లేష్,పార్థసారథి,కృష్ణ తో పాటు మహాదేవపురం కమలమ్మ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా కోర్టు కేసులు సులభంగా పరిష్కరించుకోండి

### సీనియర్ సివిల్ మరియు రంగారెడ్డి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పీ. శ్రీదేవి



**మహేశ్వరం నియోజకవర్గం 05మార్చి,తరంగాలు :**
జాతీయ లోక్ అదాలత్ ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ మరియు రంగారెడ్డి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పీ. శ్రీదేవి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాసధన్ లో బుధవారం జడ్జి శ్రీదేవి విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ మరియు తెలంగాణ న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మార్చ్ 8న రంగారెడ్డి జిల్లాలోని అన్ని కోర్టులలో జాతీయలోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. రాజీకి పడదగ్గ క్రిమినల్, సివిల్, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్, ఎలక్ట్రిసిటీ, చెక్ బౌన్స్ కేసులు మరియు ఇతర రాజీకి పడదగ్గ కేసులను సులభంగా పరిష్కరించుకోవచ్చని ఆమె అన్నారు. గతంలో జరిగిన జాతీయలోక్ అదాల ద్వారా చాలా సమస్యలు పరిష్కరించబడ్డాయని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదనీ, న్యాయస్థానంలో పెండింగ్లో ఉన్న కేసు లోక్ అదాలత్ కు పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే, వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుందనీ, లోక్ అదాలత్ ల ద్వారా సమయం, డబ్బు వృధా కాకుండా ఉంటుందనీ ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పీ.శ్రీదేవి పిలుపునిచ్చారు.

# చెక్ డ్యామ్ నిర్మాణాలు చేసి నీటిని ఒడిసి పట్టాం

-గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడ్డారు
-రాజకీయ దుర్బుద్ధితో సొంత డబ్బా కొట్టుకుంటున్న దయాకర్ రావు
-ఫోన్ చేసి నీటి సమస్య తొలగించినట్టు డప్పు కొట్టుకోవడం సిగ్గుచేటు
-కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు



**వర్ధన్నపేట ప్రతినిధి ,05మార్చి,తరంగాలు :**
రైతుల పంట పొలాలు సాగునీటిని అందించేందుకు నియోజకవర్గం వ్యాప్తంగా చెక్ డ్యామ్ నిర్మాణాలు చేసి నీటిని ఒడిసిపట్టామని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు అన్నారు.బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడ్డారని ఆరోపణలు గుప్పించారు.దయాకర్ రావు రాజకీయ దుర్బుద్ధితోని ఫోన్ చేసి నీటి సమస్య తొలగించినట్టు డప్పు కొట్టుకున్నాడని ఎద్దేవా చేశారు.సొంత పొలంలో నీళ్ళు చూడటం కోసమే దయాకర్ రావు పర్యటన చేశాడని ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం దయాకర్ రావుకు కొత్తేమి కాదని అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కఠోర శ్రమ వల్ల నీళ్ళు వచ్చాయి తప్పా,దగాకోరు దయాకర్ రావు ఫోన్ కాల్ వల్ల కాదని తెలిపారు.

**రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

కోనారెడ్డి చెరువును సొంత నిధులతో ఎమ్మెల్యే నాగరాజు పునర్నిర్మించారని,దయాకర్ రావు మతి భ్రమించి ప్రతిదీ రాజకీయ స్వార్థంతో చూస్తున్నారని మండిపడ్డారు.రైతును రాజును చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,ప్రతి మినిట్ అధికారులతో మాట్లాడి ప్రతి గ్రామానికి నీళ్ళు వచ్చేలా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే నాగరాజును విమర్శించే నైతికత బిఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు.ఖబడ్దార్ బిఆర్ఎస్ నాయకులరా ఖబడ్దార్ అని హెచ్చరించారు.తెలంగాణ అభివృద్ధి కోసమే సీఎం ఢిల్లి వెళుతున్నారని ఢిల్లీ వెళ్ళడాన్ని కూడా బిఆర్ఎస్ బీజేపీ నాయకులు వక్రీకరించి అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.10 ఏండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రజలకి చేసింది ఏం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై కావాలనే దృష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ని బద్నాం చేసే కార్యక్రమాలకి స్వస్తి పలకాలని దయాకర్ రావును హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,వర్ధన్నపేట, ఐనవోలు, పర్వతగిరి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,సమ్మెట మహేష్ గౌడ్, జాటోత్ శ్రీనివాస్ నాయక్,పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న, తాల్లపెల్లి యాదగిరి,గుంటి కుమారస్వామి, శ్రీధర్,అక్బర్,కీమా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనుల పై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి 05మార్చి,తరంగాలు :**
జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లో జిహెచ్ఎంసి సి ఈ భాస్కర్ రెడ్డి ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించారు. పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, లింక్ రోడ్ల నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయాలని, మరియు నాలల విస్తరణ పనులకు నిధులు మంజూరు అయ్యేలా చూడలని, గంగారాం చెరువు అలుగు నుండి శంకర్ నగర్ వరకు నాల విస్తరణ పనులు చేపట్టాలని, బక్షి కుంట చేరువు అలుగు నుండి భవాని పురం నాల పనులు చేపట్టాలని, కాజా గూడ పెద్ద చెరువు నుండి ఎల్లమ్మ చెరువు వరకు వయా సాయి వైభవ్ కాలనీ నాల విస్తరణ పనులు త్వరితగతిన పూర్తయేలా చర్యలు తీసుకోవాలని, ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రధాన్యతగా తీసుకొని నాల విస్తరణ పనులు చేపట్టాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని రోడ్లు, లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, నాలాల విస్తరణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడలని సి ఈ భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెక పూడి గాంధీ తెలియచేసారు.దీనికి జిహెచ్ఎంసి సి ఈ భాస్కర్ రెడ్డి గ సానుకూలంగా స్పందించడం జరిగినది. అని, వెంటనే నాల విస్తరణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలియచేసారు.అదేవిధంగా సకాలంలో రోడ్లు,అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ పనులు పూర్తి అయ్యేలా చూస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని,ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని సి ఈ భాస్కర్ రెడ్డి తెలియచేసారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం



-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ 05మార్చి,తరంగాలు :**
గాజులరామారం 125 డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ లో దాదాపు 11 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించేందుకు గత పదివేల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, బోయిని మహేష్, ఇమ్రాన్ బేగ్, హమీద్, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, సుభాష్ చంద్రబోస్ నగర్ అధ్యక్షులు పత్తి శ్రీనివాస్, కాలనీవాసులు సౌండ్ శేఖర్, చంద్రశేఖర్ గౌడ్, సాయి చంద్, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో (ఎమ్మార్పీఎస్)




**భద్రాద్రి కొత్తగూడెం 05మార్చి,తరంగాలు :**

**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి ఆదేశాలు మేరకు:**

ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాదిగల దప్పు ఆత్మగౌరవ మహా ప్రదర్శన పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం నుండి దప్పులతో మహా ప్రదర్శన బస్టాండ్ సెంటర్ వరకు చేయడంజరిగింది:

1 డాక్టర్ సమీషా అత్తర్ నివేదికలో లోపాలు సవరించాలి

2 మంత్రివర్గంలో ఇద్దరు మాదిగలకి చోటు కల్పించాలి

3 వర్గీకరణ మూడు గ్రూపులు కాకుండా నాలుగు ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరించాల

ఈ కార్యక్రమంలో పాల్గొన్న (ఎమ్మార్పీఎస్) ఎం ఎస్ పి( ఎం ఎస్ ఎఫ్) సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి (ఎమ్మార్పీఎస్ )ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇసనపల్లి అశోక్ మాదిగ కొత్తపల్లి సోమయ్యమాదిగ (ఎమ్మార్పీఎస్)అధ్యక్షుడు దేపంగి రమణయ్య మాదిగ ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు దాసరి సారథి మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు వంగూరి రామ్మూర్తి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ చెంగల్ గురునాథం మాదిగ ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల రాజా మాదిగ భద్రాచలం ఇంచార్జ్ గంగపురి శీను మండల అధ్యక్షుడు సమ్మక్క సూర్యవాణి లతా సుహాసిని కొప్పుల తిరుపతి ఈశ్వరయ్య సలిగంటి బాబన్న మిరియాల వెంకటేశ్వర్లు హుస్సేన్ కొంకటి కృష్ణ యాకన్న పూలు కుమార్ మాదిగతదితరులు పాల్గొన్నారు.. డాక్టర్ సమీషా అత్తర్ నివేదికలో లోపాలు సవరించాలి

2 మంత్రివర్గంలో ఇద్దరు మాదిగలకి చోటు కల్పించాలి

3 వర్గీకరణ మూడు గ్రూపులు కాకుండా నాలుగు ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరించాల

ఈ కార్యక్రమంలో పాల్గొన్న (ఎమ్మార్పీఎస్)( ఎం ఎస్ పి) (ఎంఎస్ఎఫ్ ) సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి (ఎమ్మార్పీఎస్ )ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇసనపల్లి అశోక్ మాదిగ కొత్తపల్లి సోమయ్యమాదిగ (ఎమ్మార్పీఎస్) అధ్యక్షుడు దేపంగి రమణయ్య మాదిగ ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు దాసరి సారథి మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు వంగూరి రామ్మూర్తి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ చెంగల్ గురునాథం మాదిగ ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల రాజా మాదిగ భద్రాచలం ఇంచార్జ్ గంగపురి శీను మండల అధ్యక్షుడు సమ్మక్క సూర్యవాణి లతా సుహాసిని కొప్పుల తిరుపతి ఈశ్వరయ్య సలిగంటి బాబన్న మిరియాల వెంకటేశ్వర్లు హుస్సేన్ కొంకటి కృష్ణ యాకన్న పూలు కుమార్ మాదిగతదితరులు పాల్గొన్నారు...

# నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు మొండయ్య మృతి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. 05మార్చి,తరంగాలు :**



నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కొత్తగూడెం (సిపిఐ) ఏఐటీయూసీ అనుబంధ భావన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు మొండయ్య (55) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల హక్కులు, సంక్షేమంకోసం మొండయ్య యెనలేని కృషి చేశారని, అయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో పాలుగోన్నా నాయకులు గుంటీ రాజయ్య, లాల్ మియా, చాతిరి రమణయ్య, పితాని జయ ప్రకాష్, బైరి శ్యామ్ నారాయణ, ఎరుకొండ రమేష్,అనుమాల రాజు, అనుమాల రవి,సంకినేని నర్సింహా,అల్లిక వీరయ్య, దాసారపు శివ, రావూరి వెంకట్రావు, సూరం రాము, చెక్క కోటేశ్వరరావు, గుంటీ మల్లయ్య, పాలకుర్తి సుబ్బారావు, తాటిపర్తి ఆనందరావు, బొద్దుల ఉమా శంకర్, కొరదాల వెంకట్రావు, మాదాసు చంటి, రహీమ్ (రామ్ )మీడిదొడ్డి చిరంజీవి, బియ్యాని లక్ష్మి నారాయణ, ముత్యాల చందర్, దాసరి శ్రీను, దాసరి సత్యం, గోపాల్, బాబురావు, కొప్పర్తి దాసు తదితరులు వున్నారు..

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి.

**-జిల్లా యస్ పి ఉదయ్ కుమార్ రెడ్డి.**

**05మార్చి,తరంగాలు : మెదక్.**



రాజీయే రాజమార్గం అనే సూత్రాన్ని అనుసరించి, వివాదాలను చక్కదిద్దుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అద్భుతమైన అవకాశం అని జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటన లో అన్నారు. వివాదాలు ఒకసారి ప్రారంభమైతే, జీవితాంతం కొనసాగుతూనే ఉంటాయని కానీ, వాటిని త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించుకుంటే, శాంతి సాధ్యమవుతుందని. జిల్లాలో వివిధ రకాల రాజీపడదగిన కేసుల్లో ఉన్న కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ, జిల్లా ఎస్పీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉచిత న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీన కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, తమ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు.

**ఎలాంటి కేసులు రాజీ పడవచ్చు?**

జాతీయ లోక్ అదాలత్ ద్వారా తక్షణమే పరిష్కరించుకోవచ్చని ఎస్పీ పేర్కొన్న కేసులు:

**-యాక్సిడెంట్ కేసులు.**

**-చీటింగ్ (మోసం) కేసులు**

**-కొట్టుకున్న కేసులు.**

**-వివాహ బంధానికి సంబంధించిన కేసులు**

**-చిన్న చిన్న దొంగతనం కేసులు**

**-కరోనా సమయంలో నమోదైన కేసులు**

**-డంక్ అండ్ డ్రైవ్ (మద్యం మత్తులో వాహనం - నడిపిన కేసులు)**

**-ఇతర రాజీపడదగిన కేసులు**

**కోర్టుకు ఎలా హాజరు కావాలి?**

మీకు తెలిసిన వ్యక్తులపై ఏమైనా కేసులు ఉంటే, వీటిని జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడానికి ఫిర్యాదు దారుడు మరియు నిందితుడు ఇద్దరూ కోర్టుకు హాజరుకావాలి. తమ ఆధార్ కార్డు తీసుకుని, సంబంధిత కోర్ట్ లేదా నిర్ణీత ప్రదేశంలో హాజరు కావాలి. కోర్టులో హాజరైన వెంటనే, రాజీ ప్రక్రియను పూర్తి చేసి, కేసును పూర్తిగా ముగించుకునే అవకాశం ఉంటుంది.

**జాతీయ లోక్ అదాలత్ ద్వారా లాభాలు:**

కేసుల తక్షణ పరిష్కారం సంవత్సరాల తరబడి సాగే న్యాయపరమైన చికాకుల నుంచి విముక్తి

సంఖ్యాబద్ధ (ఫార్మల్) కోర్టు ప్రక్రియ అవసరం లేదు లీగల్ ఫీజు, కోర్టు ఖర్చుల తగ్గింపు సులభమైన, తక్కువ ఖర్చుతో కూడిన శాంతి సాధన మార్గం. ప్రతిరోజూ కోర్టుకు తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యను ఒకే రోజు పరిష్కరించుకునే అవకాశం

జాతీయ లోక్ అదాలత్ బాధితులకు మంచి అవకాశం అని ఎస్పీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ తెలియజేసారు. కేసులలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శాంతి, న్యాయం పొందాలని సూచించారు.

# జాతీయా లోక్ అదాలత్ నో సద్వినియోగం చేసుకోండి దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ తెలిపారు

**దుబ్బాక 05మార్చి,తరంగాలు :**



ఈనెల 8వ తేదీన దుబ్బాక కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక సీఐ పాలపు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కోర్టులో చాలా కాలం నుంచి పెండింగ్లో ఉన్న కేసులను రాజీ చేసుకోవడం ద్వారా సత్వర న్యాయం పొందడంతో పాటు కొత్త జీవితాన్ని పొందేందుకు లోక్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. క్రిమినల్, సివిల్, ఆస్తి తగాదాలు, చీటింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు,భూ తగాదాల వంటివి ఇరు పార్టీల అంగీకారంతో కక్షిదారులు రాజీ చేసుకోవచ్చు అన్నారు. లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకోవడం ద్వారా కక్షిదారులకు సమయము డబ్బు ఆదా అవుతాయని కోర్టుల చుట్టూ తిరగాల్సిన పని లేదన్నారు దుబ్బాక సీఐ పాలెం శ్రీనివాస్ ప్రజలకు వివరణ ఇచ్చారు దీనిని మీరు అందరూ గమనించి కోర్టులో ఉన్న తగాదాలను లోక్ అదాలత్లో రాజీ పడాలని వివరించారు.

## శ్రీ సీతా రామ చంద్రస్వామి కళ్యాణం..




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.05మార్చి,తరంగాలు :**

వచ్చే నెల 06 మరియు 07తేదీలలో జరిగే శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై ఈనెల 06 తేదీ ఉదయం 11 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారుల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకంనకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు కళ్యాణం తిలకించడానికి వస్తారని, వారికి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించడానికి సమగ్ర సమాచారము తో సంబంధిత జిల్లా అధికారులు ఈ యొక్క సమావేశానికి తప్పనిసరిగా రావాలని ఆయన కోరారు.అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయము భద్రాచలం నుండి జారీ చేయడమైనది..

## చేర్వాపూర్ రైతులు పంటల సాగుకు నీటిని విడుదల చేయాలని దుబ్బాక ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు



**దుబ్బాక - 05మార్చి,తరంగాలు :**

దుబ్బాక మండలం చేర్వాపూర్ రైతులు పంట పొలాల సాగుకు నీటిని విడుదల చేయాలని దుబ్బాక ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో కు వినతి పత్రాన్ని అందించారు. ఎండలు ఎక్కువగా అవుతున్న తరుణంలో ఆరుగాలం కష్టపడి వేసిన వరి పంటలు ఎండుతున్నాయని దుబ్బాక రామ సముద్రం నల్ల చెరువుల నుండి గతంలో నుంచి నీతి ద్వారా పంటలు స్పందించే వారిని గుర్తు చేశారు. చెరువు నీటిని విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో చేర్వాపూర్ రైతులు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పూర్మ మహిపాల్ రెడ్డి, మూర్తి నరేష్ రెడ్డి, లింగాల మల్లేశం, గుమ్మడిదల రాములు, ఇలిటం దేవి రెడ్డి, మూర్తి బాపురెడ్డి, తదితరులు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



**మెదక్ 05 మార్చి,తరంగాలు :**

నేటి నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని బుధవారం పట్టణంలోని మెదక్ జిల్లా కేంద్రంలో బాలుర జూనియర్ కళాశాల మరియు టి జి యర్ యస్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరు, స్క్రైబ్ విధానం గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని పరీక్ష మొదటి రోజు -6410, పరీక్ష రాయాల్సి ఉండగా 6,180మంది పరీక్షకు హాజరయ్యారని 230 వివిధ కారణాల వల్ల పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు.సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# మార్కెట్ దెబ్బకి ఎల్ఐసీ విలవిల

## భారత్‌లో 85 వేల మంది సంపన్నులు

**గతేడాది 6 శాతం పెరుగుదల**
**2028 నాటికి 94,000కు చేరొచ్చు**
**కుబేరులు 191 మందికి చేరిక**
**నైట్‌ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్**



అధిక ధరలతో దేశంలో సామాన్యుల ఆదాయాలు తరిగిపోతుంటే.. ధనిక వర్గం సంపాదనలో రికార్డ్‌లను సృష్టిస్తోంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్‌ఫ్రాంక్ ఇండియా విడుదల చేసిన 'ది వెల్త్ రిపోర్ట్ 2025 రిపోర్ట్ ప్రకారం.. గతేడాది 2024లో దేశంలో సంపన్నుల సంఖ్య 6 శాతం పెరిగి 85,698కి చేరింది. ఇందులో 10 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.86 కోట్లు) ఆదాయం కలిగిన వారిని పరిగణలోకి తీసుకుంది. 2028 నాటికి ఈ సంఖ్య 93,753కు చేరొచ్చని అంచనా. మరోవైపు ఒకప్పుడు ఒక్క అంకెకు పరిమితమైన కుబేరుల సంఖ్య సైతం 191కి చేరింది. ఈ జాబితాలో గడిచిన ఏడాదిలో 12 శాతం పెరుగుదలతో కొత్తగా 26 మంది చేరారు. 2019లో ఈ సంఖ్య 7గా ఉంది. ఒక బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8600 కోట్లు) కంటే ఎక్కువ సంపద కలిగిన వారిని బిలియనీర్లుగా వ్యవహరిస్తారు. భారత్‌లోని బిలియనీర్ల సంపద మొత్తం విలువ 950 బిలియన్ డాలర్లతో (దాదాపు రూ.82 లక్షల కోట్లు) సమానమని నైట్‌ఫ్రాంక్ అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల ర్యాంకుల్లో చూస్తే అమెరికా (5.7 ట్రిలియన్లు), మెయిన్‌ల్యాండ్ చైనా (1.34 ట్రిలియన్ డాలర్లు) తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. అమెరికాలో అత్యధికంగా 9,05,413 మంది, చైనాలో 471,634 మంది, జపాన్‌లో 1,22,118 మంది, జర్మనీలో 69,798 చొప్పున ధనవంతులు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ధనవంతుల జాబితాలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. అధిక జనాభా పెరుగుదల దేశం దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి, పెరుగుతున్న పెట్టుబడి అవకాశాలు ప్రధానంగా వృద్ధి చెందుతున్న లగ్జరీ మార్కెట్‌ను ప్రతిబింబిస్తోందని నైట్ ఫ్రాంక్ ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజల్ పేర్కొన్నారు. గడిచిన దశాబ్ద కాలంలో ప్రపంచ సంపదలో భారత్ కీలకంగా పెరిగిందన్నారు.

**-భారీగా నష్టపోతున్న స్టాక్ పోర్ట్‌ఫోలియో**
**-ఈ ఏడాది మొదలు రూ.1.5 లక్షల కోట్లు ఆవిరి**




ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)కు స్టాక్ మార్కెట్ నష్టాల సెగ గట్టిగానే తగులుతున్నది. దేశీయ సంస్థాగత మదుపర్లలో అతిపెద్దదైన ఎల్ఐసీకి ఘనమైన ఈక్విటీ పోర్ట్‌ఫోలియోనే ఉన్నది. అయితే 310కిపైగా షేర్లతో కూడిన ఈ పోర్ట్‌ఫోలియో వాల్యూ.. గతకొంత కాలంగా క్షీణిస్తున్న స్టాక్ మార్కెట్లతో భారీగానే ఆవిరైపోతున్నది. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా దాదాపు రూ.1.5 లక్షల కోట్లు హరించుకుపోవడం గమనార్హం. గత ఏడాది డిసెంబర్ ఆఖరునాటికి సుమారుగా రూ.14.9 లక్షల కోట్లుగా ఉన్న ఎల్ఐసీ స్టాక్ పోర్ట్‌ఫోలియో విలువ.. గత నెల చివర్లో దాదా పు రూ.13.4 లక్షల కోట్లకు పరిమితమైంది. దీంతో కేవలం జనవరి, ఫిబ్రవరి నెలల్లో రూ.1.45 లక్షల కోట్లు పడిపోయినైట్టెంది.

**ఇదీ సంగతి..**

ఇంచుమించుగా ఎల్ఐసీ పెట్టుబడులు పెట్టిన అన్ని కంపెనీల షేర్లు నష్టాలనే పంచుతుండటం ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్నది. స్మాల్, మిడ్‌క్యాప్ షేర్లతోపాటు లార్జ్‌క్యాప్ షేర్లూ నిరాశపరుస్తున్నాయి. ఐటీసీ విషయానికే వస్తే.. ఈ కంపెనీ షేర్లపై ఎల్ఐసీ పెట్టిన పెట్టుబడుల విలువ ఏకంగా రూ.17వేల కోట్లపైనే పడిపోయింది. టీసీఎస్ (4.75 శాతం), ఇన్ఫోసిస్ (10.58 శాతం)ల్లోనూ వాటాలుండగా, రూ.18వేల కోట్లకుపైగా పోయాయి.

**ఆర్థిక రంగంలో..**

ఎస్బీఐ (9.13 శాతం), ఐసీఐసీఐ బ్యాంక్ (7.14 శాతం), జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ (6.10 శాతం)ల్లోనూ ఎల్ఐసీకి పెద్ద ఎత్తునే వాటాలున్నాయి. మార్కెట్ నష్టాలతో రూ.15వేల కోట్లకుపైగా నష్టాలు వచ్చిపడ్డాయి. ఎల్అండ్‌టీ, హెచ్‌సీఎల్ టెక్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ తదితర షేర్లూ.. గడిచిన 2 నెలల్లో రెండంకెల స్థాయి శాతాల్లో నష్టాలు మిగిల్చాయి. ఆ రంగం.. ఈ రంగం అన్న తేడా లేకుండా దాదాపు అన్నింటి వాటాలూ దిగజారాయి. కాగా, ప్రస్తుతం స్టాక్ మార్కెట్లలో నెలకొన్న అస్థిర పరిస్థితులు, అమ్మకాల ఒత్తిళ్లను చూస్తుంటే.. ఎల్ఐసీకి మరిన్ని నష్టాలు తప్పేలా లేవు. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐలు) అదేపనిగా తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటం, చిన్న, మధ్యశ్రేణి షేర్లు బలహీనపడుతుండటం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నది.


## ద్విచక్ర వాహన రుణాల్లో మందగింపు



ఆర్థిక వ్యవస్థ ప్రగతి తీరుకు అద్దం పట్టే వాహన పరిశ్రమ అమ్మకాలు ఒత్తిడి ఎదుర్కొంటుంది. దీంతో ముఖ్యంగా ద్విచక్ర వాహన రంగ రుణాలు మందిగిస్తున్నాయని విత్త సంస్థల వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేసే ప్రాథమిక స్థాయి ద్విచక్ర వాహన పరిశ్రమ మరింత ఒత్తిడిని ఎదుర్కొంటుంది. మరోవైపు రుణాలపై కొనుగోలు చేసిన వారు చెల్లింపులు చేయలేక విఫలం అవుతున్నారు. ఆదాయాలు సన్నగిల్లడమే ఇందుకు ప్రధాన కారణం. దాదాపు 75 శాతం ద్విచక్ర వాహనాలు రుణాలపైనే విక్రయించబడుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ద్విచక్ర వాహన అమ్మకాలు 6 శాతం తగ్గి 13.5 లక్షల యూనిట్లకు పరిమితమయ్యాయి. తీసుకున్న రుణాలు చెల్లించలేకపోవడం, కొత్త అమ్మకాలు లేకపోవడం ఫైనాన్స్ రంగంలోని విత్త సంస్థలను బెంబేలెత్తిస్తున్నాయి. గతేడాది సెప్టెంబర్ చివరి నాటికి 1.50 లక్షల కోట్ల ద్విచక్ర వాహన రుణ బకాయిలు పేరుకుపోయాయి. ఇంతక్రితం ఏడాది నాటికి ఈ సంఖ్య 1.19 లక్షల కోట్లుగా ఉంది. పెరుగుతున్న లోన్ డిఫాల్ట్‌లను అరికట్టడానికి 2019 తర్వాత మొదటిసారిగా రుణం ఇవ్వడంపై ద్విచక్ర వాహన ఫైనాన్షియర్లు వెనక్కి తగ్గుతున్నారు. ఇచ్చినప్పటికీ రుణ కాలపరిమితిని తగ్గిస్తున్నాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

## ఐపీఎల్ 2025కు సిద్ధమవుతోన్న ఉప్పల్ స్టేడియం

**- స్టేడియాన్ని ఆధునీకరిస్తోన్న హెచ్‌సీఏ**
**-మారుస్తున్న స్టేడియం రూపురేఖలు**



ఐపీఎల్ 2025 టోర్నమెంట్‌కు తెలుగు రాష్ట్రాల్లో అతి కీలకమైన ఉప్పల్ స్టేడియం సిద్ధమవుతోంది. అరకొర సౌకర్యాలు.. ప్రేక్షకులకు తగినన్ని ఏర్పాట్లలో విఫలమై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న ఉప్పల్ స్టేడియాన్ని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఆధునీకరిస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లకు స్టేడియం రూపురేఖలు మారుస్తున్నారు. ఐపీఎల్ టోర్నీకి చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. టాటా ఐపీఎల్-18 వ సీజన్‌కు ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు తెలిపారు. ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) యాజమాన్యంతో పాటు హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఐపీఎల్ ఏర్పాట్లపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐపీఎల్ పాలకమండలి నిబంధనల ప్రకారం అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని అధ్యక్షుడు జగన్ మోహన్ రావు ఆదేశించారు . గతేడాది కార్పొరేట్ బాక్సుల్లోని ఏసీలు, వాష్‌రూమ్స్ వల్ల కొన్ని చోట్ల తలెత్తిన సమస్యలు ఈసారి పునరావృతం కావద్దని స్పష్టం చేశారు.'ఐపీఎల్ మ్యాచ్‌ల టికెట్ల విక్రయం పూర్తి పారదర్శకంగా జరగాలి. స్టేడియంలో విక్రయించే ఆహార పదార్థాలు నాణ్యత బాగుండాలి. అధిక రేట్లకు విక్రయించరాదు' అని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు తెలిపారు. మార్చ్ 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్‌పై అందరి దృష్టి పడింది. ఈసారి ట్రోఫీ కోస ఆరెంజ్ ఆర్మీ పూర్తిగా కసరత్తు అయ్యింది.

## చరిత్ర సృష్టించిన కేన్ విలియమ్సన్

**-19 వేల పరుగులు పూర్తి చేసుకున్న కేన్**
**-పలు రికార్డులు నమోదు**



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సెమీ ఫైనల్ లో దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న మ్యాచ్‌లో న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ చరిత్ర సృష్టించాడు. ఈ పోరులో శతకం బాదడంతో పాటు న్యూజిలాండ్ తరఫున అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో చేరాడు. 19 వేల పరుగులు పూర్తి చేసుకున్న న్యూజిలాండ్ తొలి బ్యాటర్ గా ఘనత సాధించాడు. ఈ మ్యాచ్ లో 27 పరుగుల వ్యక్తిగత స్కోర్ దగ్గర ఈ ఫీట్ నమోదు చేశాడు. విలియమ్సన్ ఈ 19 వేల పరుగుల ఫీట్ ను అంతర్జాతీయ క్రికెట్ లో 440 ఇన్నింగ్స్ లో నమోదు చేశాడు. తక్కువ ఇన్నింగ్స్ లో ఈ ఫీట్ నమోదు చేసిన నాలుగో ఫాస్టెస్ట్ బ్యాటర్ గా నిలిచాడు. విరాట్ కోహ్లీ 399 ఇన్నింగ్స్ లో ఈ 19 వేల పరుగుల ఫీట్ ను నమోదు చేయగా.. సచిన్ తెందుల్కర్ (432), బ్రియాన్ లారా (433), జో రూట్ (444), రికీ పాంటింగ్ (444) ఇన్నింగ్స్ లో సాధించారు. అలానే తాజా సెంచరీతో అంతర్జాతీయ క్రికెట్ లో అత్యధిక శతకాలు బాదిన ఆటగాళ్ల జాబితాలోనూ స్థానం సంపాదించాడు కేన్ మామ. విరాట్ కోహ్లీ (82), జో రూట్ (53), రోహిత్ శర్మ (49), కేన్ విలియమ్సన్ (48), స్టీవ్ స్మిత్ (48) సెంచరీలు చేశారు. ఈ 19 వేల పరుగుల రికార్డ్ తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు (442) చేసిన న్యూజిలాండ్ బ్యాటర్ గానూ నిలిచాడు విలియమ్సన్. ఈ క్రమంలో స్టీఫెన్ ఫ్లెమింగ్ (441 పరుగులు) రికార్డును బ్రేక్ చేశాడు.

# స్పోర్ట్స్

## వన్డేలకు గుడ్ బై చెప్పిన స్టీవ్ స్మిత్

**-టీ20, టెస్టుల్లో కొనసాగనున్న స్మిత్**




ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డేలకు గుడ్? బై చెబుతున్నట్లు బుధవారం ప్రకటన చేశాడు. వన్డే క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇదే సరైన సమయం అని స్మిత్ పేర్కొన్నాడు. ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియాకు స్మిత్ కెప్టెన్?గా వ్యవహరించాడు. ఈ టోర్నీలో జట్టును సెమీస్?కు చేర్చాడు. సెమీ ఫైనల్?లో భారత్??పై ఓటమి తర్వాత స్మిత్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కాగా, వన్డేలకు గుడ్ బై చెప్పిన స్మిత్, టీ20, టెస్టుల్లో కొనసాగనున్నాడు. 'జాతీయ జట్టు తరఫున ఆడటం ఎప్పుడూ గర్వకారణమే. వన్డేల్లో ప్రతి క్షణాన్ని ఆస్వాదించా. ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయి. రెండు వరల్డ్ కప్‌ల్లో సభ్యుడిగా ఉన్నా. ఇప్పుడు ఈ నిర్ణయంతో వన్డే ప్రపంచ కప్ 2027 కోసం జట్టును సన్నద్ధం చేసేందుకు ఆసీస్ మేనేజ్‌మెంట్‌కు అవకాశం వచ్చినట్లవుతుంది. ఇప్పటికీ టెస్టు క్రికెటే నాకు తొలి ప్రాధాన్యం. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకున్నాం. వెస్టిండీస్, ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లు ఉన్నాయి. టెస్టుల్లో మరికొంత కాలం ఆడగలనని భావిస్తున్నా' అని స్మిత్ వెల్లడించాడు.కాగా, 2010లో వన్డేల్లో అరంగేట్రం చేసిన స్మిత్ 15ఏళ్లు ఆసీస్?కు ప్రాతినిధ్యం వహించాడు. అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. తన కెరీర్?లో 170 వన్డే మ్యాచ్?లు ఆడిన స్మిత్ 43 సగటుతో 5800 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 34 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2015, 2023 వన్డే వరల్డ్?కప్ విన్నింగ్ టీమ్?లో స్మిత్ సభ్యుడు.

MOVIES TIME

గురువారం 6 ,మార్చి 2025

ఎడిటర్ : గద్దం నాగరాజు RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...





# నాగార్జున్‌తో ఊరమాస్ సాంగ్ చేసిన పూజా హెగ్డే

ఒకప్పుడు టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఆ తర్వాత డల్ అయింది. వరుస పరాజయాలతో ఆమెకి అవకాశాలే కరువయ్యాయి. స్టార్ హీరోలతో కలిసి పని చేసిన పూజా హెగ్డే ఇప్పుడు చిన్న హీరోలతో కూడా పని చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తుంది. అయితే పూజా హెగ్డేకి ఇప్పుడు తెలుగులో పెద్దగా అవకాశాలు లేవు. తమిళంలో మాత్రం రెండు సినిమాలు చేస్తుంది. అవి రెండూ భారీ మూవీస్ కావడం విశేషం. సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా రూపొందుతున్న కూలీలో స్పెషల్ సాంగ్ కూడా చేయబోతున్నట్టు టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాలు పూజా హెగ్డేకి ఎంత వరకు ప్లస్ అవుతాయా అని అభిమానులు చర్చించుకుంటున్నారు. పూజా హెగ్డే తెలుగులో ప్రభాస్, ఎన్టీఆర్, మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్, నాగచైతన్య, అఖిల్, వరుణ్ తేజ్ వంటి హీరోలతో నటించింది. క్రేజ్ ఉన్న సమయంలో రెచ్చిపోయింది. రెమ్యునరేషన్ కూడా భారీగానే పెంచేసింది. వచ్చిన అవకాశాలని దేనిని వదులుకోలేదు. అయితే ఇందులో కొన్ని దెబ్బ కొట్టడంతో పూజా ఇప్పుడు రూట్ మార్చింది. కంటెంట్ ఉన్న సినిమాలు, బలమైన పాత్రలే చేయాలని అనుకుంటుందట. ఇప్పుడు కోలీవుడ్‌లో పూజా నటిస్తున్న విజయ్..జన నాయగన్, సూర్య..రెట్రో.. చిత్రాలు కూడా అలాంటివే అని తెలుస్తుంది. అయితే క్రేజ్ ఉన్న సమయంలోనే పూజా హెగ్డే రంగస్థలంలో జిగేల్ రాణి అనే స్పెషల్ సాంగ్‌కి చిందులేసింది. ఆ పాట థియేటర్లని ఊపేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దాన్ని మించి..కూలీలో ఐటెమ్ సాంగ్ ఉంటుందట. అందులో కింగ్ నాగార్జునతో ఈ అమ్మడు ఆడిపాడనుందని అంటున్నారు. ఊరమాస్‌గా ఈ పాట ఉండనున్నట్టు తెలుస్తుండగా, ఇందులో నాగ్‌తో కలిసి పార్టీలో తెగ రచ్చ చేయనుందట. ఇందులో పూజా లుక్ కూడా అదిరిపోయేలా ఉంటుందని అంటున్నారు. కాగా, రజనీకాంత్ కూలీలో నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నెగటివ్ షేడ్ ఉన్న రోల్ అని సమాచారం. ఇదిలా ఉంటే ఇప్పటికే నాగ్ తనయులు నాగచైతన్యతో ఒక లైలా కోసం, అఖిల్‌తో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ చిత్రాల్లో నటించిన పూజా హెగ్డే ఇప్పుడు నాగార్జునతో చిందులేయడం హాట్ టాపిక్‌గా మారింది.

# అందంతో కట్టిపడేస్తున్న రెబామోనికా

రెబా మోనికా జాన్ ఒక భారతీయ నటి, మోడల్, ఆమె తమిళ, మలయాళ చిత్రాలలో ప్రముఖంగా పని చేస్తుంది మరియు కొన్ని తెలుగు మరియు కన్నడ చిత్రాలలో పని చేసింది. తాజా సోషల్ మీడియా ఈ కోమలి షేర్ చేసిన తెగ వైరల్ అవుతున్నాయి. మీరు కూడా వీటిపై ఓ లుక్ వెయ్యండి. 4 ఫిబ్రవరి 1994న కర్ణాటక రాజధాని బెంగుళూరులో ఓ మలయాళీ కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ రెబ మోనికా జాన్. ఈ ముద్దుగుమ్మ తండ్రి పేరు జాన్, ఈమె తల్లి పేరు మినీ జాన్. ఈ బ్యూటీ కుటుంబం క్రైస్తవ మతానికి చెందినవారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో సేక్రేడ్ హార్ట్ గర్ల్స్ హై స్కూల్ లో పాఠశాల విద్యను పూర్తి చేసింది ఈ భామ. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందింది ఈ అందాల తార రెబ. 2022లో క్రైస్తవ సంప్రదాయంలో కుటుంబీకులు, బంధుమిత్రుల మధ్య జోమోన్ జోసెఫ్ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ఈ వయ్యారి సినిమాలకు ముందు కొన్ని ప్రకటనలలో కనిపించింది. అందులో ధాత్రి హెయిర్ ఆయిల్ ప్రకటన చాల ప్రముఖమైనది. 2016లో జాకోబింటే స్వర్గరాజ్యం అనే మలయాళీ ఫ్యామిలీ డ్రామాతో సినీరంగ ప్రవేశం చేసింది. తర్వాత మలయాళీ, తమిళ చిత్రాల్లో కనిపించింది. 2023లో శ్రీవిష్ణుకి జోడిగా కామెడీ డ్రామా చిత్రం సామజవరగమన చిత్రంతో తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది రెబ జాన్. ఈ నెల 29న విడుదల కానున్న తెలుగు కామెడీ ఎంటర్టైనర్ మ్యాడ్ స్క్వేర్ సినెమా ఓ స్పెషల్ సాంగ్ లో కనిపించనున్న ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికి విడుదలైన ఈ పాట లిరికల్ వీడియోకి ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్ వచ్చింది.



# 'ఆ సినిమాలు చేసి ఉండాల్సింది కాదు..

## - చాలా చెత్తగా

సినిమా ఇండస్ట్రీలో అతి సుదీర్ఘ కాలం పాటు కెరీర్ కొనసాగిస్తోన్న హీరోయిన్లలో సమంతా రూత్ ప్రభు ఒకరు. ఆమె 2010 లో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. ఈ కాలంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇక నటిగా అన్ని రకాల పాత్రలను పోషించిందీ అందాల తార. అదే సమయంలో కొన్ని సినిమాల్లో గ్లామరస్ గానూ కనిపించింది. అయితే, సమంత ఇప్పుడు అలాంటి పాత్రలు చేయాల్సింది కాదేమోనంటోంది. ' సినిమా ఇండస్ట్రీలో నటిగా జీవితమంటే ఎంతో ఒత్తిడితో కూడుకున్నది. ప్రతి సినిమా విజయం నా ఆత్మగౌరవాన్ని పెంచింది. నేను విజయాన్ని మాటల్లో నిర్వచించలేను. కెరీర్ ప్రారంభంలో నేను బాగా టెన్షన్ పడతాను. నా సినిమాలు సక్సెస అవుతాయా? కాదా? అని ఆందోళన చెందాను. కానీ నాకు ఇప్పుడు ఒక క్లారిటీ ఉంది. ' సినిమాల్లో కొన్ని పాత్రలు చేయడానికి నేను చాలా కష్టపడ్డాను. అయితే ఇప్పుడు నేను ఆ సినిమాలు చూస్తున్నప్పుడు, నా పాత్రలు నాకు హాస్యాస్పదంగా అనిపిస్తాయి. ఆ సినిమాలు చేసి ఉండాల్సింది కాదు' అని సమంత చెబుతోంది.మంత 'ఏ మాయ చేసావే' సినిమాతో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత 'బృందావనం', 'దూకుడు', 'అత్తారిటికి దారేది', 'సన్ ఆఫ్ సత్యమూర్తి' తదితర సూపర్ హిట్ చిత్రాల్లో నటించి స్టార్ హీరోయిన్ గా క్రేజ్ సొంతం చేసుకుంది. అయితే ఏ మాయ చేశావేకు ముందు ఒక తమిళ చిత్రంలో నటించింది సామ్. అందులో గ్లామర్ ఒలకబోసింది. బహుశా ఇప్పుడు ఆ సినిమా గురించేనేమో సామ్ ఇప్పుడు ఫీలవుతోంది.



# కమల్, అజిత్‌ను ఫాలో అవుతున్న నయన్



ఒకప్పుడు నటీనటులకు తమకు పెద్దవారు ఇచ్చే బిరుదులను ఆదరంగా స్వీకరించి, గొప్పగా చెప్పుకునే వారు. ఆ తర్వాత అభిమానులు ప్రేమతో ఇచ్చే బిరుదులనూ స్వీకరించడం మొదలు పెట్టారు. కొందరైతే దర్శక నిర్మాతలకు సూచన చేసి మరీ బిరుదులను పొందిన వారూ ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం సినిమా రంగంలో సేవ చేసిన వారికి గుర్తింపుగా పద్మశ్రీ పురస్కారాలను ప్రకటిస్తూ ఉంటుంది. అయితే అది బిరుదు కాదనే విషయాన్ని స్పష్టం చేస్తుంది. సినిమా టైటిల్స్ కార్డుల్లో పేరు ముందు పద్మశ్రీ అనే పదాన్ని బిరుదులా ఉపయోగించడం నిషిద్ధం. కావాలనుకుంటే సదరు వ్యక్తి 'పద్మశ్రీ పురస్కార గ్రహీత' అని పేరు ముందు వేసుకోవచ్చు. అయితే... ప్రభుత్వం ఇచ్చే పద్మ పురస్కారాల కంటే... స్టార్ హీరోలకు, హీరోయిన్లకు, దర్శకులకు అభిమానులు, సినిమా ఇండస్ట్రీ వాళ్ళు ఇచ్చే బిరుదులంటే భలే ఇష్టం. ఎలాంటి సంకోచం లేకుండా ఆ బిరుదులను సినిమా టైటిల్స్ కార్డుల్లోనూ, మీడియాకు ఇచ్చే ప్రెస్ నోట్స్ లోనూ వాడేసుకుంటారు. ఇటీవల ఇలాంటి బిరుదల పట్ల, అభిమానులు తమ పేర్ల ముందు చేర్చుతున్న విశేషణాల పట్ల కొందరు నటీనటులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. తమను పేరుతో సంభోదిస్తే చాలని, ప్రత్యేకమైన బిరుదలను పెట్టవద్దని బహిరంగంగా అభిమానులను వేడుకుంటున్నారు. ప్రముఖ నటుడు, దర్శక నిర్మాత కమల్ హాసన్‌ను కొంతకాలంగా ఉళగనాయకన్ అనే పేరుతో సంభోదిస్తున్నారు. అయితే... తనకు అలాంటి బిరుదులు తగిలించుకోవడం ఇష్టం లేదని కమల్ హాసన్ ఇటీవల స్పష్టం చేశారు. అలానే తమిళ స్టార్ హీరో అజిత్‌ను ఫ్యాన్స్ ప్రేమతో 'తల' అని పిలుస్తుంటారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**